నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 25-9-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 51 పేజీలు: 4 వెల: రూ.1/-

ఢిల్లీకి చేరుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్

హైదరాబాద్ , సెప్టెంబర్ 24:ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. కేసీఆర్ వెంట ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, ఎంపీ సంతోష్ కుమార్, సీఎస్ సోమేశ్ కుమార్ ఉన్నారు. బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో సీఎం కేసీఆర్ ఢిల్లీ పర్యటనకు బయల్దేరిన విషయం తెలిసిందే.

ఢిల్లీ పర్యటనలో భాగంగా ఈ నెల 25న కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో కేసీఆర్ సమావేశం కానున్నారు. 26న విజ్ఞాన్‌భవన్‌లో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశమవుతారు. అదే రోజు సాయంత్రం సీఎం కేసీఆర్ హైదరాబాద్‌కు తిరిగి వస్తారు

ప్రపంచానికి స్ఫూర్తిదాయకమైన వ్యక్తి కమలా: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ప్రపంచానికి ఒక స్ఫూర్తిదాయకమైన వ్యక్తి అని ప్రధాని మోదీ అన్నారు. భారత్, అమెరికా సహజ భాగస్వాములని చెప్పారు. అధ్యక్షుడు బైడెన్, కమలా నేతృత్వంలో ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు సరికొత్త శిఖరాలకు చేరుకుంటాయన్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా అమెరికా వెళ్లిన ప్రధాని మోదీ.. ఆ దేశ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. దేశంలో కరోనా రెండో దశ మహమ్మారి ఉధృతి సమయంలో సహకరించిన అమెరికాకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కమలా హారిస్‌ను ప్రధాని మోదీ భారత పర్యటనకు ఆహ్వానించారు.

అమెరికా ఉపాధ్యక్షురాలిగా కమలా హారిస్ గెలవడం చరిత్రాత్మకమని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచానికి కమలా హారిస్ ఒక స్ఫూర్తిదాయకమైన వ్యక్తని చెప్పారు. బైడెన్, కమలా హారిస్ నేతృత్వంలో ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలు ఉన్నత స్థానానికి చేరుకుంటాయని ఆశిస్తున్నారు. ప్రపంచం కఠినమైన సమస్యను ఎదుర్కొంటున్న సమయంలో ప్రెసిడెంట్ బైడెన్, మీరు అధికారంలోకి వచ్చారు. అయినప్పటికీ చాలా తక్కువ సమయంలో కరోనాను అదుపుచేయడంతోపాటు చాలా విజయాలు సాధించారని మోదీ అన్నారు.

అమెరికాకు భారత్ చాలాముఖ్యమైన భాగస్వామి అని అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ అన్నారు. 'కరోనా ప్రారంభంలో టీకాలకు భారత్ వనరుగా ఉంది. కరోనా ఉధృతిలో భారత్‌కు సహకరించినందుకు గర్వంగా ఉంది. భారత్‌లో రోజుకు కోటి మందికి టీకా వేస్తున్నారు. విదేశాలకు మళ్లీ టీకాలు ఎగుమతి చేయాలని భారత్ తీసుకున్న నిర్ణయం సంతోషకరమైన విషయం. ప్రపంచంలో ప్రజాస్వామ్య వ్యవస్థలు ప్రమాదంలో ఉన్నాయి. ప్రజల కోసం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత భారత్?, అమెరికాలపై ఉందని హారిస్ చెప్పారు.

అంతకుముందు ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మారిసన్, జపాన్ ప్రధాని యొషిహిదె సుగాతో మోదీ సమావేశామయ్యారు. అమెరికా పర్యటనలో మోదీ కలవడం సంతోషంగా ఉందని ఆస్ట్రేలియా ప్రధాని మారిసన్ అన్నారు. ప్రధాని మోదీ ఆస్ట్రేలియాకు మంచి స్నేహితుడని చెప్పారు. కరోనా తర్వాత ఇరువురు నేతలు ప్రత్యక్షంగా కలవడం ఇదే మొదటిసారి.కాగా, ద్వైపాక్షిక, అంతర్జాతీయ అంశాలపై జపాన్ ప్రధాని సుగాతో మోదీ చర్చించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భవిష్యత్ కార్యాచరణపై ఇరువురు నేతలు మాట్లాడుకున్నారు.

నేడు బైడెన్‌తో భేటీ

ప్రధాని మోదీ నేడు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో సమావేశమవనున్నారు. ఈ సందర్భంగా రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, ఉగ్రవాద నిర్మూలన, అఫ్ఘాన్ పరిణామాలు, ద్వైపాక్షిక, అంతర్జాతీయ అంశాలపై ఇరువురు నేతలు చర్చించనున్నారు.

అక్టోబర్ 5 వరకు అసెంబ్లీ సమావేశాలు

హైదరాబాద్ , సెప్టెంబర్ 24: అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు అక్టోబర్ 5 వరకు జరగనున్నాయి. శాసన సభలోని స్పీకర్ చాంబర్‌లో సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్ రావు, ప్రశాంత్‌రెడ్డి, నిరంజన్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, అక్బరుద్దీన్ ఒవైసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చే నెల 5 వరకు సమావేశాలను నిర్వహించాలని బీఏసీ నిర్ణయించింది. ఈనెల 25, 26 (శని, ఆదివారాలు), అక్టోబర్ 2న గాంధీ జయంతి, అక్టోబర్ 3 (ఆదివారం) తేదీల్లో సభకు సెలవు దినాలుగా ప్రకటించింది. మొత్తంగా ఏడు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి.

అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యాయి. ఇటీవల మరణించిన భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజ బొజ్జి, ములుగు మాజీ ఎమ్మెల్యే అజ్మీరా చందులాల్, హుజూరాబాద్ మాజీ ఎమ్మెల్యే కేతిరి సాయిరెడ్డి, బూర్గంపాడు మాజీ ఎమ్మెల్యే కుంజా భిక్షం, కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే ఎం సత్యనారాయణరావు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే మాచర్ల జగన్నాథం, రామాయంపేట మాజీ ఎమ్మెల్యే ముత్యం రెడ్డి, సుజాత నగర్ మాజీ ఎమ్మెల్యే బొగ్గారపు నీతారామయ్య, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే చేకూరి కాశయ్యకు మాజీ ఎమ్మెల్యేలకు ఉభయ సభలు సంతాపం తెలిపాయి. సంతాప తీర్మానాల అనంతరం శాసన సభ, మండలి సోమవారానికి వాయిదాపడ్డాయి.

తెలంగాణ శాసనసభ దేశానికే ఆదర్శం : సీఎం కేసీఆర్

హైదరాబాద్ , సెప్టెంబర్ 24:కొత్త రాష్ట్రం అయినప్పటికీ నిర్వహణలో తెలంగాణ శాసనసభ ఇప్పటికే దేశానికి ఆదర్శంగా నిలిచింది అని ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తు చేశారు. బీఏసీ సమావేశం సందర్భంగా సీఎం కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అసెంబ్లీలో కొత్తగా కొన్ని నిబంధనలను, విధివిధానాలను రూపొందించుకొని దేశానికి ఆదర్శంగా నిలవాలి అని సూచించారు. సభలో ప్రవేశపెట్టే బిల్లులపై సభ్యులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని అధికారులకు సీఎం సూచించారు.

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అసెంబ్లీ వేదికగా ప్రజలకు చేరవేయాలన్నారు. అర్థవంతమైన, ముఖ్యమైన అంశం అయితే కావలసినంత సమయం కేటాయించాలి అని కేసీఆర్ సూచన చేశారు. విపక్ష సభ్యుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ సమయం ఎక్కువగానే కేటాయిస్తున్నాం అని తెలిపారు. ఇక ముందు కూడా ఇదే పద్ధతి కొనసాగుతుంది అని కేసీఆర్ స్పష్టం చేశారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలను అక్టోబర్ 5వ తేదీ వరకు కొనసాగించాలని బీఏసీలో నిర్ణయించిన విషయం తెలిసిందే.

సీఎం కేసీఆర్‌ను కలిసిన ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి

హైదరాబాద్ , సెప్టెంబర్ 24:తెలంగాణ శాసన మండలి ప్రొటెం చైర్మన్‌గా మొట్టమొదటి సారిగా శాసన మండలి సమావేశాలను నిర్వహిస్తున్న సందర్భంలో.. శుక్రవారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను మండలి ప్రొటెం చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. భూపాల్ రెడ్డితో పాటు ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీలు భాను ప్రసాద రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఫరూక్ హుస్సేన్ ఉన్నారు.

మోదీతో మీటింగ్.. ఉగ్రవాదం పేరెత్తగానే పాకిస్థాన్ పనేనన్న కమలా హ్యారిస్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్యా ఉగ్రవాదం అంశంపైనా చర్చ జరిగింది.

ఈ సమయంలో కమలా నేరుగా పాకిస్థాన్ పేరును ప్రస్తావించినట్లు విదేశాంగ శాఖ కార్యదర్శి హర్ష్‌వర్ధన్ శ్రింగ్లా వెల్లడించారు. ఉగ్రవాదం అంశం చర్చకు వచ్చినప్పుడు ఇందులో పాకిస్థాన్ పాత్రపై ఏమైనా చర్చ జరిగిందా అని మీడియా ప్రశ్నించినప్పుడు.. ఆ అంశం చర్చకు రాగానే కమలా హ్యారిస్ నేరుగా పాకిస్థాన్ పేరునే ప్రస్తావించినట్లు ఆయన చెప్పారు.

పాకిస్థాన్‌లో ఉగ్రవాద సంస్థలు ఉన్నాయని ఆమె అన్నట్లు హర్ష్‌వర్ధన్ తెలిపారు. ఈ ఉగ్రవాద గ్రూపులు అమెరికా, ఇండియా భద్రతకు ముప్పు కలిగించకుండా చర్యలు తీసుకోవాలని పాకిస్థాన్‌కు కమలా హ్యారిస్ సూచించినట్లు చెప్పారు. ప్రపంచంలో ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లుతున్న నేపథ్యంలో మన రెండు దేశాల్లో ప్రజాస్వామ్య విలువలను, సంస్థలను కాపాడాల్సిన అవసరం ఉన్నదని కమలా హ్యారిస్ అభిప్రాయపడినట్లు తెలిపారు.

రెండు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్యాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. క్వాడ్ సమావేశంలో భాగంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో ప్రధాని మోదీ సమావేశం కానున్న నేపథ్యంలో వైస్‌ప్రెసిడెంట్ కమలా హ్యారిస్‌తో సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.

జానా ఎందుకు ఓడిపోయారో అందరికీ తెలుసు: మాజీ మంత్రి జేసీ

హైదరాబాద్ , సెప్టెంబర్ 24: జానారెడ్డి ఎందుకు ఓడిపోయారో అందరికీ తెలుసునని మాజీ మంత్రి, ఏపీ టీడీపీ నేత జేసీ దివాకర్ రెడ్డి అన్నారు. నాగార్జునసాగర్ ఉప ఎన్నికలో జానా గెలవడని తాను ముందే చెప్పానన్నారు. తెలంగాణ శాసన సభా సమావేశాల సందర్భంగా ఆయన అసెంబ్లీకి వచ్చారు. సీఎల్పీలో పాత మిత్రులను కలిశారు. ప్రస్తుతం రాజకీయాలు బాగాలేవు, సమాజం కూడా బాగోలేదని చెప్పారు.

ఏపీ కన్నా.. తెలంగాణలో రాజకీయాలు బాగున్నాయని తెలిపారు. తాను ఆంధ్రప్రదేశ్‌ని వదిలేసి తెలంగాణకు వస్తానని వెల్లడించారు. తెలంగాణను వదిలిపెట్టడంతో చాలా నష్టపోయానని చెప్పారు. హుజూరాబాద్ ఉపఎన్నిక గురించి తనకు తెలియదన్నారు. కాగా, అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం కేసీఆర్‌ను దివాకర్ రెడ్డి కలిశారు.

దారుణం.. మనవడి తలను గోడకు బాది చంపిన అమ్మమ్మ

చెన్నై, సెప్టెంబర్ 24: ఏడాది వయసున్న మనవడ్ని అమ్మమ్మ హత్య చేసింది. బాలుడి తలను గోడకు బాది, నోట్లో బిస్కెట్ కవర్ కుక్కి ఊపిరాడకుండా చేసి చంపింది. తమిళనాడులోని కోయంబత్తూరులో ఈ దారుణం జరిగింది. 50 ఏండ్ల నాగలక్ష్మి అన్నాగం వీధిలోని అద్దె ఇంట్లో ఉంటూ హోటల్‌లో పని చేసి జీవిస్తున్నది. ఆమె కుమార్తె 24 ఏండ్ల నందినికి నాలుగేండ్ల కిందట సొంత టాక్సీ డ్రైవర్ నిత్యానందంతో పెండ్లి జరిగింది. వారికి నాలుగేండ్ల సాయికృష్ణ, ఏడాది వయసున్న దుర్గేష్ అనే ఇద్దరు బాబులు ఉన్నారు.

కాగా, ఎనిమిది నెలల కిందట నందిని భర్తను వీడి చిన్న కుమారుడు దుర్గేష్‌తో పుట్టింటికి వచ్చి తల్లి వద్ద ఉంటున్నది. పెద్ద కుమారుడు సాయికృష్ణ విడిపోయిన తండ్రి వద్ద ఉంటున్నాడు. గత వారం రోజులుగా తల్లి నాగలక్ష్మికి ఒంట్లో బాగోలేదు. దీంతో ఆమెకు బదులు కుమార్తె నందిని హోటల్ పనికి వెళ్తున్నది.

ఈ నెల 21న మంగళవారం హోటల్ పనికి వెళ్లిన నందిని రాత్రి 9.30 గంటలకు ఇంటికి తిరిగి వచ్చింది. ఏడాది కుమారుడు దుర్గేష్ కనిపించకపోవడంతో తల్లిని అడిగింది. అయితే మనవడు రాత్రి ఏడున్నరకే నిద్రపోయాడని, బాబును ఉయ్యాలలో ఉంచినట్లు చెప్పింది. నందిని ఉయ్యాలలో ఉన్న దుర్గేష్‌ను చూడగా ఊపిరి ఆడకుండా ఉన్నాడు. వెంటనే స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి ఆమె తీసుకెళ్లగా బాబు అప్పటికే చనిపోయినట్లు డాక్టర్ చెప్పారు. దీంతో నందిని పోలీసులకు ఫిర్యాదు చేసింది.

తొలుత అనుమానాస్పద మరణంగా కేసుగా నమోదు చేసిన పోలీసులు పోస్ట్‌మార్టం కోసం బాబు మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. అయితే బాబు తలలోని పుర్రె పగులడంతోపాటు గొంతులో బిస్కెట్ రేపర్ కుక్కి ఉన్నట్లు పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో పేర్కొన్నారు. దీంతో హత్య కేసుగా మార్చిన పోలీసులు దర్యాప్తు జరిపారు.

అమ్మమ్మ నాగలక్ష్మిని పోలీసులు ప్రశ్నించగా మనవడ్ని తానే హత్య చేసినట్లు ఆమె ఒప్పుకున్నది. కారు డ్రైవర్ నిత్యానందంను తన కుమార్తె పెండ్లి చేసుకోవడం తనకు ఇష్టం లేదని, అతడిపై కోపంతోనే బాబును చంపినట్లు చెప్పింది. దీంతో నిందితురాలిని పోలీసులు అరెస్ట్ చేశారు.

ఏపీఎస్‌ఆర్టీసీ బస్సులో 30 కిలోల గంజాయి స్వాధీనం

అమరావతి, సెప్టెంబర్ 24:ఏపీఎస్‌ఆర్టీసీ బస్సులో అక్రమంగా తరలిస్తున్న 30 కిలోల గంజాయిని సూర్యాపేట జిల్లా పోలీసులు పట్టుకున్నారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో కేతేపల్లి టోల్‌గేట్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఏపీలోని నర్సీపట్నం నుంచి హైదరాబాద్ వస్తున్న బస్సులో 30 కిలోల గంజాయిని వారు స్వాధీనం చేసుకున్నారు.కాగా ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు నిందితులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. సాధారణ ప్రయాణికుల మాదిరిగా నిందితులు టిక్కెట్లు తీసుకున్నారని.. గంజాయి తరలిస్తున్నట్లు తమకు తెలియదని బస్సు డ్రైవర్, కండక్టర్ పోలీసులకు వివరణ ఇచ్చారు. అయితే ఈ గంజాయిని ఎక్కడి నుంచి తీసుకువచ్చారు.. ఎక్కడికి తరలిస్తున్నారు అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

గ్యాస్ సిలిండర్ సబ్సిడీ కోసం.. కేంద్రం కొత్త పథకం!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:వంట గ్యాస్ సిలిండర్ సబ్సిడీ కోసం కేంద్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రవేశపెట్టనున్నది. దీని గురించి అంతర్గతంగా చర్చ జరుగుతున్నది. పెరిగిన గ్యాస్ ధరల నేపథ్యంలో ఎల్పీజీ సిలిండర్ ధర వెయ్యికి చేరింది. దీంతో వినియోగదారులు ఈ ధరను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వం నిర్వహించిన ఒక సర్వేలో తేలింది. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో గ్యాస్ సిలిండర్ ధర మరింత పెరిగే అవకాశమున్నదని తెలుస్తున్నది. దీని కోసం కొత్త పథకం ప్రవేశపెట్టే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉన్నది. ఈ మేరకు రెండు ప్రతిపాదనలను కేంద్రం పరిశీలిస్తున్నది. ఇందులో మొదటి ప్రతిపాదన.. ఎలాంటి సబ్సిడీ లేకుండా గ్యాస్ సిలిండర్లను ఏ వినియోగదారుడికైనా అమ్మడం. రెండో ప్రతిపాదన.. ఎంపిక చేసిన కొందరు వినియోగదారులకు మాత్రమే సబ్సిడీతో గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయడం. ఈ మేరకు గ్యాస్ సబ్సిడీపై పరిమితులను కేంద్రం విధించవచ్చని సమాచారం.

ప్రతిపాదిత కొత్త పథకం ప్రకారం కుటుంబ వార్షిక ఆదాయం రూ.10 లక్షలు, ఆపైగా ఉన్న కుటుంబాలకు గ్యాస్ సిలిండర్‌పై ఎలాంటి రాయితీ ఇవ్వరు. దీంతో అవసరమైన ప్రజలకే గ్యాస్ సబ్సిడీ ఇచ్చేందుకు ఇది దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తున్నది. మరోవైపు కరోనా నేపథ్యంలో అంతర్జాతీయగా ముడి చమురు, గ్యాస్ ధరలు పెరిగాయి. ఈ నేపథ్యంలో గత ఏడాది మే నుంచి గత కొన్ని నెలలుగా ఎల్పీజీ సిలిండర్లపై సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం చాలా వరకు నిలిపివేసింది. గ్యాస్ రాయితీలను కూడా బాగా తగ్గించింది. 2020 ఆర్థిక ఏడాదిలో గ్యాస్ సిలిండర్లపై రూ.24,468 కోట్ల సబ్సిడీ ఇవ్వగా, 2021 ఆర్థిక సంవత్సరంలో ఇది కేవలం రూ.3,559 కోట్లు మాత్రమే.

కాగా, గ్యాస్ వినియోగదారుడి బ్యాంక్ ఖాతాలోకి నేరుగా సబ్సిడీని జమ చేసే డీబీటీఎల్ పథకం నేపథ్యంలో 2020 ఆర్థిక ఏడాదిలో గ్యాస్ రాయితీ కోసం కేంద్రం సుమారు రూ.24,468 కోట్లు ఖర్చు చేసింది. ఈ పథకం కింద వినియోగదారులు గ్యాస్ సిలిండర్ రీఫిల్ కోసం పూర్తి మొత్తాన్ని డెలివరీ సమయంలో చెల్లించాల్సి ఉంటుంది. అనంతరం వినియోగదారుల బ్యాంకు ఖాతాలో సబ్సిడీ నగదు జమ అవుతుంది. అయితే, 2015 జనవరిలో ప్రారంభించిన ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఇటీవల తాత్కాలికంగా నిలిపింది. ఈ నేపథ్యంలో గ్యాస్ సబ్సిడీ కోసం కొత్త పథకంపై కసరత్తు చేస్తున్నది.

ఆహ్వానం

తెలుగు వెంకటేష్ కవిత్వం

తూనీగతో సాయంకాలం

ఆవిష్కరణసభ

25.09.2021,
శనివారం
సా. 6 గం.లకు

షోయబ్ హాల్
సుందరయ్య విజ్ఞాన కేంద్రం
హైదరాబాద్

నామాడి శ్రీధర్
శిలాలోలిత
అంబటి సురేంద్రరాజు
కోడూరి విజయకుమార్
రాళ్లబండి శశిశ్రీ
కవియాకూబ్
అనంత్ చింతలపల్లి
పాల్గొంటారు.

ఆహ్వానం
ప్రేమలేఖ ప్రచురణ
కవిసంగమం

చరిత్రలో నేటినిజం



పోడు భూముల సమస్యల పరిష్కారంపై క్యాబినెట్ సబ్ కమిటీ భేటీ

హైదరాబాద్ , సెప్టెంబర్ 24: రాష్ట్ర వ్యాప్తంగా పోడు రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ శుక్రవారం మరో మారు భేటీ అయింది.

ఈ నెల 18వ తేదీన తొలి భేటీ అయిన విషయం తెలిసిందే. చైర్మన్‌గా మంత్రి సత్యవతి రాథోడ్ నేతృత్వంలో శుక్రవారం మంత్రులు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఇంద్రకరణ్ రెడ్డి, సంబంధిత అధికారులు బీఆర్‌కేఆర్ భవన్‌లో సమావేశం నిర్వహించారు.

రాష్ట్ర వ్యాప్తంగా దీర్ఘకాలికంగా ఉన్న పోడు భూముల సమస్యలపై అవగాహన, పరిష్కారాల అన్వేషణ, సూచనల కోసం కమిటీ చర్చించింది.

ఉన్నత విద్యలో నమోదు పెంచడం తక్షణావసరం

అఖిల భారత ఉన్నత విద్య సర్వే (ఆల్ ఇండియా సర్వే ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్) 2019-20 వివరాల ప్రకారం యువ భారతంలో ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి (గ్రోస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో, జిఈఆర్) గత ఏడాదితో పోల్చితే 26.3 శాతం (37.4 మిలియన్లు) నుంచి 27.1 శాతం (38.5 మిలియన్లు) పెరగడం గమనించారు. ప్రపంచ యువ శక్తికి కేంద్ర భాండాగారంగా నిలుస్తున్న భారత్‌లో నేటికీ 18-34 ఏండ్ల యువత 72.9 శాతం ఉన్నత విద్య లేదా టెర్షరీ విద్యకు దూరంగానే ఉన్నారనే కఠిన వాస్తవం బయట పడింది. జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం జిఈఆర్ (స్థూల నమోదు నిష్పత్తి)ని 2035 నాటికి 50 శాతం వరకు పెంచాలని లక్ష్యంగా తీసుకున్నారు. ఈ లక్ష్యాన్ని ఛేదించడానికి ప్రతి ఏట 3.53 శాతం జిఈఆర్‌ను పెంచాల్సి ఉంటుంది. 2011-12 నుంచి 2019-20 వరకు జిఈఆర్ 3.58 శాతం పెరగడం చూశాం. జిఈఆర్‌ను ప్రతి ఏట 3.53 శాతం పెంచడానికి పలు నిర్దిష్ట ప్రణాళికలను పకడ్బందీగా అమలు చేయాల్సి ఉంటుంది.

2018-19లో సెకండరీ విద్యలో జిఈఆర్ 30.8 శాతం మాత్రమే ఉంటూ, 69.2 శాతం యువత బడులకు దూరం అయ్యారు. ఉన్నత విద్యలో నమోదు పెంచడానికి సెకండరీ విద్యలోకి అధిక యువతను తీసుకురావలసి ఉంటుంది.

పట్టణ ప్రాంతాల్లోనే ఉన్నత విద్యా సంస్థలు ఉండడం కూడా గ్రామీణ యువతకు ఉన్నత విద్య అందని ద్రాక్షే అవుతున్నది. 1949 రాధాకృష్ణన్ విద్యా కమిషన్, 1964-66 కోఠారీ కమిషన్ ప్రతిపాదనల ప్రకారం చిన్న స్థాయి నాణ్యమైన కళాశాలలను అనేకం ఎక్కువ ప్రాంతాల్లో విస్తరించాలని సూచించారు.

దీనికి విరుద్ధంగా 2016లో ఇండియాలో 51,649 కళాశాలల్లో 35.7 మిలియన్ల విద్యార్థులు నమోదు కాగా, చైనాలో 2,596 కళాశాలల్లో 41.8 మిలియన్ల విద్యార్థుల నమోదు గమనించారు. భారత్‌లో దూరవిద్య సంస్థలు ప్రతి ఏట పెరగడం లేదు. స్వయమ్ పథకం సహాయంతో ఆన్‌లైన్ ఓపెన్ కోర్సులు అందించినా ఫలితం ఆశించినట్లుగా కనిపించడం లేదు. మన దేశంలో 10.7 శాతం ఇండ్లలో మాత్రమే కంప్యూటర్లు ఉండడం, 23.8 శాతం మందికి ఇంటర్నెట్ వసతి అందుబాటులో ఉండడం ప్రతిబంధకంగా మారింది.

ఉన్నత విద్యలో క్వాలిటీ - క్వాంటిటీ మధ్య సంఘర్షణలు:

యువభారతంలో ఉన్నత విద్య అందరికీ అందుబాటులోకి రావడానికి దేశవ్యాప్తంగా కళాశాలలు నెలకొల్పాల్సి ఉంటుంది. కళాశాలలు పెంచడంతో పాటు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తేవాలి. నేటి భారత ఉన్నత విద్య సంస్థలు (కళాశాలలు, యూనివర్సిటీలు) అర్హతగల అధ్యాపకులు, మౌళిక వసతులు, ప్రయోగశాలల నాణ్యత లాంటి పలు గంభీరమైన కొరతలతో కూడిన సమస్యలతో సతమతం అవుతూ, నాణ్యమైన విద్య బోధనలో ప్రమాణాలకు తిలోదకాల ఇస్తున్నారు. నేడు టీచర్ : విద్యార్థి నిష్పత్తి 1:28 ఉండగా, 1: 15 శాతానికి చేరాల్సి ఉంది. ఈ సమస్యను అధిగమించడానికి 3.3 మిలియన్ల అధ్యాపకులు అదనంగా అవసరం అవుతారు. ఉన్నత విద్య పూర్తి చేసిన యువత నాణ్యత ప్రమాణాలకు దూరంగా నిరుద్యోగులుగా లేదా అర్హతకు తగిన ఉద్యోగం దొరక్క నిరాశలో మునిగి పోతున్నారు. డిగ్రీ పట్టాలు ఉన్న యువతలో ఉద్యోగ సాధన నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాస సంపదలు, సాంకేతిక నైపుణ్యాలు, పాఠ్యాంశాల విద్యా ప్రమాణాలు కొరవడుతున్నాయి. విశ్వ స్థాయి నాణ్యతలు అందించాల్సిన విశ్వవిద్యాలయాలు అర్హతగల అధ్యాపకుల కొరత, పరిశోధనలకు మంగళం పలకడం, వసతుల లేమి లాంటి సమస్యలతో ఉత్సవ విగ్రహాలుగా మారుతున్నాయి. ఆర్థికంగా వెనుకబడిన పేదలు, యసి, యస్‌టి, మహిళ వర్గాలను ప్రొఫెషనల్, ఒకేషనల్ విద్య గొడుగులోకి చేర్చుతూ ప్రోత్సహించాల్సి ఉంది.

నేడు డిగ్రీ పూర్తి చేసిన 95 శాతం యువతలో విద్యా ప్రమాణాలు పాతాళంలో ఉన్నాయని, వీరికి అర్హతకు తగిన ఉద్యోగ ఉపాధులు దొరకడం అసాధ్యమని తెలుస్తున్నది. కంప్యూటర్ సైన్స్, ఐటి ఇంజనీరింగ్‌లో డిగ్రీ పొందిన యువతలో 1.4 శాతం మాత్రమే ప్రోగ్రామ్‌లను కచ్చితంగా వ్రాయగల సామర్థ్యం ఉందని తేలడం విచారకరం. ఉన్నత విద్యా సంస్థలు సెలబస్‌ను పూర్తి చేశామని ప్రకటించడం, పరీక్షల్లో పాస్ చేయించడం మాత్రమే తమ కర్తవ్యమని భావిస్తున్నాయి. విద్యతో పాటు వివేకం, నైపుణ్యాలను పెంపొందించే బాధ్యతలను విస్మరించడంతో 'ఉన్నత' విద్య 'ఉత్త' విద్యగానే మిగిలిపోతున్నది. అక్కరకు రాని, నాణ్యతలేని విద్య యువతకు శాపంగా మారుతున్నది. స్థూల నమోదు నిష్పత్తి పెంచడానికి ఎక్కువ (క్వాంటిటీ) కళాశాలలు, విద్యాలయాలు నెలకొల్పాల్సి ఉంటుంది. క్వాంటిటీ పెంచుతూ క్వాలిటీని నిర్లక్ష్యం చేస్తే యువశక్తి బూడిదలో పోసిన పన్నీరు అవుతుంది. నాణ్యమైన ఉన్నత విద్యా సంస్థలను పెంచుతూ, భారత యువతకు విశ్వ స్థాయి విద్యను అందించే కృషి జరగాలని ఆశిద్దాం. నేపటి ప్రపంచానికి మన యువభారతం దీపస్తంభం కావాలని కోరుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

డిజిటల్ విద్య ద్వారా గుణాత్మక విద్యను సార్వజనీనం -కేంద్ర విద్యా మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24: డిజిటల్ విద్య ద్వారా గుణాత్మక విద్యను సార్వజనీనం చేయడం కోసం కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర విద్యా శాఖ సహాయమంత్రి శ్రీమతి అన్నపూర్ణ దేవి, డిఒఎస్ఒ ఎ ఎల్ కార్యదర్శి శ్రీమతి అనితా కర్వాల్, బిఐఎస్ఎజి-ఎన్ డిజి డాక్టర్ టి.పి. సింగ్, ప్రసార భారతి సిఇఒ శశి ఎస్ వెంపటి, విద్యా మంత్రిత్వ శాఖకు చెందిన ఇతర సమావేశంలో పాల్గొన్నారు.

సమగ్ర విద్య వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు ఉపగ్రహ సాంకేతికతను, ఇంటర్నెట్‌ను ఉపయోగించడంపై సమావేశంలో చర్చలు దృష్టిని కేంద్రీకరించాయి. పాఠశాల విద్య ఉన్నత విద్య, నైపుణ్యాల అభివృద్ధి, అధ్యాపకులకు శిక్షణ సహా అన్ని రంగాలకూ వర్తించేలా ప్రస్తుతమున్న వేదికలను విస్తరింపచేసేందుకు సాంకేతికతను ఉపయోగించేందుకు వినూత్న పద్ధతిని చేపట్టవలసిందిగా మంత్రి పిలుపిచ్చారు. ఉనికిలో ఉన్న స్వయం ప్రభ చొరవను బలపరచి, విస్తరింపచేసేందుకు, నేషనల్ డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్కిటెక్చర్ (ఎన్‌డిఇఎఆర్), నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరం (ఎన్ఇటిఎఫ్)ను సమన్వయం చేయాలని మంత్రి పిలుపిచ్చారు. విద్యలో మరింతగా కలుపుకుపోయేందుకు మారుమూల ప్రాంతాలను కూడా చేరుకొని డిజిటల్ అసమానతలను పూడ్చాల్సిన అవసరాన్ని ప్రధాన్ నొక్కి చెప్పారు.

డిఒఎస్ఒ ఎ ఎల్ కార్యదర్శి అధ్యక్షతన పాఠశాల విద్య, ఉన్నత విద్య, నైపుణ్యాల అభివృద్ధి మంత్రిత్వ శాఖ, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, టెలికమ్యూనికేషన్ల శాఖ, ప్రసార భారతి, ఐబీ మంత్రిత్వ శాఖ, బిఐఎస్ఎజి-ఎన్, అంతరిక్ష శాఖ సీనియర్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేయవలసిందిగా మంత్రి సూచించారు.

ఫ్లై యాష్ వినియోగాన్ని పెంచడానికి పవర్ ప్లాంట్ల ద్వారా చివరి వినియోగదారులకు ఫ్లై యాష్ సరఫరాను సమీక్షించిన కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:కేంద్ర విద్యుత్తు, నూతన మరియు పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ఆర్. కె. సింగ్ 22.09.2021 తేదీన ఒక సమావేశం నిర్వహించి, తుది వినియోగదారులకు ఫ్లై యాష్ రవాణా మరియు ఫ్లై యాష్ వినియోగాన్ని సమీక్షించారు.

సమావేశంలో సి.ఈ.ఎ, చైర్‌పర్సన్; ఎన్.టి.పి.సి., చైర్మన్ ఎ మేనేజింగ్ డైరెక్టర్; డి.వి.సి., చైర్మన్ తో పాటు, విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు పారదర్శక బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా మాత్రమే ఫ్లై-యాష్ ను వేలం వేయాలని, ఈ సందర్భంగా ఆదేశించడం జరిగింది. ఇందు కోసం 22.09.2021 తేదీన మంత్రిత్వ శాఖ సూచనలు, సలహాలతో ఒక ఆదేశాన్ని జారీ చేసింది. ఇది విద్యుత్ ఛార్జీలను తగ్గించడంతో పాటు, వినియోగదారులపై భారాన్ని కూడా తగ్గిస్తుంది.

విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు అనుసరించడం కోసం జారీ చేసిన ఈ అడ్వైజరీ లో దిగువ పేర్కొన్న ముఖ్యమైన అంశాలు ఉన్నాయి:

పవర్ ప్లాంట్లు తుది వినియోగదారులకు పారదర్శక బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా మాత్రమే ఫ్లై-యాష్ ను అందజేయాలి.

బిడ్డింగ్ / వేలం తర్వాత కూడా కొంత పరిమాణంలో ఫ్లై-యాష్ నిరుపయోగంగా ఉన్నట్లయితే, అప్పుడు మాత్రమే, ఎంపికలలో ఒకటిగా, రవాణా ఖర్చులు భరించడానికి సిద్ధంగా ఉన్న సంస్థ కు ముందుగా వచ్చిన వారికి ముందు అవకాశం ప్రాతిపదికన ఉచితంగా అందించబడుతుంది.

పైన పేర్కొన్న చర్యల తర్వాత కూడా ఫ్లై-యాష్ నిరుపయోగంగా మిగిలి ఉంటే, అప్పుడు, థర్మల్ పవర్ ప్లాంట్ ద్వారా (టి.పి.పి) రవాణా ఖర్చును భరించి, అర్హులైన ప్రాజెక్టులకు, ఫ్లై-యాష్ ను ఉచితంగా అందించబడుతుంది.

తుది వినియోగదారులు ఫ్లై-యాష్ రవాణా వ్యయాన్ని తగ్గించుకోడానికి సమీప టి.పి.పి. ల నుండి ఫ్లై-యాష్ ను తీసుకోవాలి. సమీపంలోని టి.పి.పి. అలా చేయడానికి నిరాకరిస్తే, తుది వినియోగదారు గా ఉన్న ప్రాజెక్టు తగిన ఆదేశాల కోసం విద్యుత్ మంత్రిత్వ శాఖను సంప్రదించాలి.

విద్యుత్ ప్లాంట్ల ద్వారా ఎం.ఓ.ఈ.ఎఫ్. ఎ సి.సి. నోటిఫికేషన్ నిబంధనల ప్రకారం రవాణా ఖర్చు భరించాల్సిన అవసరం ఉన్న చోట, పోటీ బిడ్డింగ్ ప్రాతిపదికన మాత్రమే తుది వినియోగదారులను ఎంపిక చేయవలసి ఉంటుంది. థర్మల్ పవర్ ప్లాంట్‌లు ప్రతి సంవత్సరం 50 కి.మీ స్లాబ్ లలో రవాణా కోసం పోటీ బిడ్డింగ్ ఆధారంగా రవాణా ఏజెన్సీల ప్యానెల్ ను సిద్ధం చేయాలి. ఇంతకూ ముందు ఉన్న ప్యానెల్ గడువు ముగిసిన వెంటనే రవాణా ప్యానెల్ అమలయ్యే విధంగా టి.పి.పి. తగినంత ముందుగానే బిడ్‌లను పిలవాలి. ఒక ప్యానెల్ గడువు ముగిసే తేదీ కి, తాజా ప్యానెల్ ఖరారు కు మధ్య అంతరం ఉండకూడదు.

పోటీదారుల డిమాండ్ ప్రాతిపదికన తుది వినియోగదారులకు ఫ్లై-యాష్ అందించబడుతుంది, అనగా, ఫ్లై-యాష్ కోసం అత్యధిక ధర చెల్లించడంతో పాటు, రవాణా వ్యయానికి కనీస మద్దతు కోరే, తుది వినియోగదారులకు ప్రాధాన్యత ఇచ్చి, ఫ్లై-యాష్ అందించబడుతుంది.

కందకం స్థిరత్వం మరియు భద్రతకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవడం వంటి సాంకేతిక పరిమితులకు లోబడి, విద్యుత్ ఉత్పత్తి సంస్థలు ఫ్లై-యాష్ అందించవచ్చు. ఫ్లై-యాష్ వినియోగం తక్కువగా ఉన్న విద్యుత్ ప్లాంట్లు ఫ్లై-యాష్ వినియోగాన్ని పెంచడానికి అన్ని ప్రయత్నాలు చేయాలి.

విద్యుత్ మంత్రిత్వ శాఖ జారీ చేసిన సూచనలు, సలహాలను ఖచ్చితంగా పాటించే విధంగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు తగిన చర్యలు తీసుకోవాలి.

సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి

నిజామాబాద్, సెప్టెంబర్ 24:నిజామాబాద్ సిటీ : ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు అన్నారు. గురువారం జిల్లా పరిషత్ కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశంలో భాగంగా మూడవరోజు సాంఘిక సంక్షేమం, ఆర్థిక ప్రణాళిక, పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో ప్రభుత్వ వసతిగృహాలు పునఃప్రారంభం అయ్యే అవకాశం ఉండడంతో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా కొవిడ్ నిబంధనలు పాటిస్తూ వసతి గృహాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలో ఆయా శాఖ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు పెండింగ్‌లో లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో , జడ్పీటీసీలు అంబర్‌సింగ్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల నిర్వహణ....!

-జిల్లా రెవిన్యూ అధికారి రాధిక రమణి.

సంగారెడ్డి, సెప్టెంబర్ 24 (నేటినిజం ప్రతినిధి) జిల్లాలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఆయా శాఖల అధికారులు సమాయత్తం కావాలని జిల్లా రెవెన్యూ అధికారి రాధిక రమణి సూచించారు.

గురువారం డి ఆర్ ఓ ఛాంబర్లో యువజన, విద్య, సమాచార, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులతో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల నిర్వహణపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ కార్యక్రమాలను చేపట్టాలని అధికారులకు సూచించారు. తెలంగాణ పర్యాటక రంగం విశిష్టతను తెలియజేసే విధంగా వేడుకలు జరపాలన్నారు.

విద్యార్థులకు జూనియర్, సీనియర్ విభాగాల్లో వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలను నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి కి సూచించారు. ఒక్కొక్క విభాగంలో ప్రథమ, ద్వితీయ ,తృతీయ బహుమతులను విజేతలకు అందించాలన్నారు.

27న ఉదయం 9 గంటలకు సంగారెడ్డి ఐటిఐ నుండి కలెక్టరేట్ వరకు ప్రజా ప్రతినిధులు, అధికారులు ,విద్యార్థులతో ర్యాలీ నిర్వహించాలని యువజన సంక్షేమ అధికారికి సూచించారు. కళాకారులతో కళాజాత కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా పౌరసంబంధాల అధికారి కి సూచించారు.

అందరి సమన్వయంతో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవిందరావు, యువజన సంక్షేమ అధికారి జావిద్ అలీ, డి పి ఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా సైన్స్ అధికారి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముంద్రా వద్ద 3004 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్న డీఆర్ఐ.. ఎనిమిది మంది అరెస్టు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:దేశంలో హెరాయిన్ అక్రమ రవాణాను నియంత్రించేలా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) చురుగ్గా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగా డీఆర్ఐ 13.09.2021న రెండు కంటైనర్లను అదుపులోకి తీసుకుంది. ఆఫ్ఘనిస్థాన్‌లోని కాందహార్ నుంచి ఇరాన్ దేశంలోని బాన్‌దర్ అబ్బాస్ నుంచి ముంద్రాకు చేరుకున్న ఈ రెండు కంటైనర్లను డీఆర్ఐ పరీక్షించింది. వాస్తవానికి కంటైనర్లలో

సెమీ ప్రాసెస్డ్ టాల్క్ స్టోన్స్ ఉన్నట్లుగా ప్రకటించబడింది. కానీ 17.09.2021 మరియు 19.09.21వ తేదీలలో ఈ రెండు కంటైనర్ల

వివరణాత్మక పరిశీలన జరిపి వీటి నుండి 2988 కిలోల హెరాయిన్ కనుగొనబడింది. దీనిని అధికారులు స్వాధీనం చేసుకోన్నారు.

హెరాయిన్‌ను ప్రాసెస్ చేయని టాల్క్ పౌడర్‌ను కలిగి ఉన్న జంబో బ్యాగ్‌లలో దాచారు. హెరాయిన్‌ను సంచుల దిగువ పొరలుగా ఉంచబడింది. నిఘా వర్గాలు హెరాయిన్ గుర్తించబడకుండా ఉండటానికి టాల్క్ స్టోన్స్‌తో సంచుల పై భాగం కప్పి ఉంచడమైంది తత్ఫలితంగా, హెరాయిన్‌ను టాల్క్ స్టోన్స్ నుండి వేరు చేయడానికి శ్రమించాల్సి వచ్చింది. దీంతో న్యూఢిల్లీ, నోయిడా (యుపీ), చెన్నై, కోయంబత్తూర్, అహ్మదాబాద్, మాండవి, గాంధీధం మరియు విజయవాడలలో తక్షణ తదుపరి కార్యకలాపాలు జరిగాయి.

దీంతో ఢిల్లీలోని ఒక గోడౌన్ నుండి 16.1 కిలోల హెరాయిన్, కొకైన్‌గా అనుమానించబడిన 10.2 కిలోల పౌడర్, నోయిడాలోని ఒక నివాస స్థలం నుండి హెరాయిన్ అని అనుమానించిన 11 కిలోల పదార్థం రికవరీ చేయడమైంది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు నలుగురు (4) ఆఫ్ఘన్ జాతీయులను, ఒకరు (1) ఉజ్బెకిస్థాన్ జాతీయుడిని, ముగ్గురు (3) భారత జాతీయులతో పాటుగా మొత్తం ఎనిమిది (8) మందిని అరెస్టు చేశారు. అరెస్టయిన భారతీయ జాతీయులు సరుకు దిగుమతి చేయడానికి ఉపయోగించే దిగుమతి ఎగుమతి కోడ్ (ఐఈసీ) కలిగి ఉన్నారు. ఒకతడిని చెన్నై, అరెస్టు చేశారు. దీనికి సంబంధించి తదుపరి విచారణ కొనసాగుతోంది.

మహమ్మారిని నిర్మూలించడంతోపాటు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉత్తమమైన ఆరోగ్య భద్రత సదుపాయాలను పెంచండి- ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:కోవిడ్-19 మహమ్మారి ఇది వరకు ఎరుగనటువంటి సమస్య లను సృష్టించింది. మరి, ఇది ఇంతటితోనే సమసి పోలేదు. ప్రపంచం లో చాలా ప్రాంతాలు ఇప్పటికీ ఇంకా టీకా కు నోచుకోలేదు. ఈ కారణం గా అధ్యక్షుడు శ్రీ బైడెన్ తీసుకొన్న ఈ కార్యక్రమం నందర్భోచితం గా ఉంది. ఇది స్వాగతించదగ్గ కార్యక్రమం.

మానవాళి ని భారతదేశం ఎల్లప్పుడూ ఒక కుటుంబం గా భావిస్తూ వచ్చింది. భారతదేశ ఔషధ నిర్మాణ పరిశ్రమ తక్కువ ఖర్చు లో రోగ నిర్ధారణ పరికరాల ను, ఔషధాల ను, చికిత్స సాధనాల ను, పిపిఇ కిట్స్ ను ఉత్పత్తి చేసింది. ఇవి అభివృద్ధి చెందుతున్న అనేక దేశాల కు ఐచ్ఛికాల ను చౌక లో సమకూర్చుతున్నాయి. మరి మేం 150కి పైగా దేశాల కు మందుల ను, ఔషధ సంబంధి సరఫరాల ను ఇచ్చాం. మా దేశం లో అభివృద్ధి పరచిన రెండు టీకా మందు లు భారతదేశం లో "అత్యవసర వినియోగాని కి అవసరమైన అనుమతి"ని అందుకొన్నాయి. ఆ రెండు టీకాల లో ప్రపంచం లో కెల్లా ఒకటో డిఎన్ఎ-ఆధారిత వ్యాక్సీన్ కూడా ఉంది.

భారతదేశం లో అనేక కంపెనీ లు కూడా వేరు వేరు టీకా మందుల ను తగిన లైసెన్సు పొంది ఉత్పత్తి చేయడం లో తలమునకలు గా ఉన్నాయి.

ఈ సంవత్సరం మొదట్లో మేం మా టీకా లను 95 ఇతర దేశాల కు, ఐక్య రాజ్య సమితి శాంతి భద్రత దళాని కి అందించాం. సెకండ్ వేవ్ తో భారతదేశం సతమతం అయినప్పుడు ప్రపంచం కూడాను ఒక కుటుంబం మాదిరిగా భారతదేశం వెన్నంటి నిలచింది.

భారతదేశాని కి అందించిన సమర్థన కు, సంఘీ భావానికి గాను మీకందరి కి నేను ధన్యవాదాలు వ్యక్తం చేస్తున్నాను.

ప్రపంచం లో కెల్లా అత్యంత భారీ స్థాయి లో టీకా మందు ను ఇప్పించే ఉద్యమాన్ని భారతదేశం ప్రస్తుతం నడుపుతోంది. ఇటీవలే మేం ఒక్క రోజు లో దాదాపు గా 25 మిలియన్ మంది కి టీకాల ను ఇప్పించాం. మా అట్టడుగు స్థాయి ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ ఇంతవరకు 800 మిలియన్ కు పైగా వ్యాక్సీన్ డోసుల ను ఇవ్వడాన్ని పూర్తి చేసింది.

ప్రస్తుతం 200 మిలియన్ కు పైగా భారతీయుల కు టీకా సంబంధి రక్షణ కవచం లభించింది. మేం అనుసరించిన కో-విన్ (అూ-చిఎఐ) అనే ఒక సరికొత్త డిజిట్ ప్లాట్ ఫార్మ్ ను ఉపయోగించినందువల్ల ఇది సాధ్యపడింది.

ఇతరుల కు సహకరించాలి అనే భావన తో, కో-విన్ ను, ఇంకా అనేక ఇతర డిజటల్ సల్యూశన్స్ ను ఓపెన్- సోర్స్ సాఫ్ట్ వేర్ కోవ లో ఉచితం గా భారతదేశం అందుబాటు లోకి తీసుకు వచ్చింది.

కొత్త కొత్త భారతీయ టీకా మందు లు అభివృద్ధి చెందుతున్న క్రమం లో, మేం కూడా ప్రస్తుత వ్యాక్సీన్ ల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నాం.మా ఉత్పత్తి పెరిగే కొద్దీ, టీకా మందు ను ఇతర దేశాల కు సరఫరా చేయడాన్ని మేం పునః ప్రారంభించగలుగుతాం. దీనికి గాను ముడి పదార్థాల సరఫరా వ్యవస్థ ను తెరచి ఉంచడం తప్పనిసరి.మా క్వాడ్ భాగస్వామ్య దేశాల తో కలసి, మేం ఇండో-పసిఫిక్ రీజియన్ కోసం టీకా మందు ను ఉత్పత్తి చేసేందుకు భారతదేశ తయారీ బలాల ను ఉపయోగం లోకి తెస్తాం.

కోవిడ్ టీకాల కు, రోగ నిర్ధాణ సేవల కు మరియు మందుల కు టిఆర్ఐపిఎస్ సంబంధి మాఫీ పై దక్షిణ ఆఫ్రికా, భారతదేశం డబ్ల్యుటిఒ లో ఒక ప్రతిపాదన ను తీసుకు వచ్చాయి.

ఇదే ఆచరణ లోకి వస్తే గనుక, మహమ్మారి కి వ్యతిరేకం గా పోరాటాన్ని ముమ్మరం గా జరపవచ్చును. మనం మహమ్మారి కల్పించిన ఆర్థిక పరమైన ప్రభావాల ను పరిష్కరించడం పైన సైతం దృష్టి ని సారించవలసిన అవసరం ఉంది.ఆ లక్ష్య సాధన దిశ లో, వ్యాక్సీన్ సర్టిఫికెట్ లకు పరస్పరం గుర్తింపు ను ఇవ్వడం ద్వారా అంతర్జాతీయ ప్రయాణాన్ని సులభతరం గా మార్చాలి. ఈ శిఖర సమ్మేళనం ఉద్దేశ్యాల కు, అధ్యక్షుడు శ్రీ బైడెన్ దృష్టి కోణానికి నేను మరో సారి ఆమోదాన్ని తెలియజేస్తున్నాను. ఈ మహమ్మారి ని పారదోలడానికి ప్రపంచం తో కలసి పని చేసేందుకు భారతదేశం సిద్ధం గా ఉంది.

ప్రకటనలు సమాచార శాఖ ద్వారా జారీ చేయాలి.....!

-జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

సంగారెడ్డి, సెప్టెంబర్ 24 (నేటినిజం ప్రతినిధి) జిల్లా నుండి ప్రభుత్వ శాఖల ద్వారా జారీచేసే ఆర్థికపరమైన ప్రకటనలు, నోటిఫికేషన్లు ,టెండర్ నోటీసులు, భూసేకరణ ప్రకటనలను విధిగా సమాచార పౌర సంబంధాల శాఖ, హైదరాబాద్ వారి ద్వారా జారీ చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 52, తేదీ. 17.02.2017 లో ప్రకటనలు జారీ చేయుటకు నిర్దిష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ కొన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, జిల్లా పరిధిలోని రాష్ట్ర కార్పొరేషన్లు, లోకల్ బాడీ లు నేరుగా పత్రికలకు ప్రకటనలు జారీ చేస్తున్నట్లు దృష్టికి వచ్చిందన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లు,టి ఎస్ ఆర్ టి సి, ట్రాన్స్ కో, జెన్ కో, భూసేకరణ విభాగం ప్రకటనలన్నీ సమాచార శాఖ ద్వారా జారీ చేసే ప్రింట్, ఎలక్ట్రానిక్ అండ్ అవుట్ డోర్ ప్రకటనల జాబితాలోకి వస్తాయన్నారు.

జిల్లాలోని అన్ని శాఖల అధికారులు,క్షేత్రస్థాయి అధికారులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. ఎవరేని నిబంధనలు పాటించనట్లయితే వారే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.ప్రకటనలను నేరుగా గాని, పోస్టు ద్వారా గాని కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, ఇంటి నంబర్ 10-2-1, సమాచార భవన్ ఏసి గార్డ్స్, మాసబ్ ట్యాంక్, ఆపోజిట్ మహావీర్ హాస్పిటల్, హైదరాబాద్ చిరునామాకు పంపాలని సూచించారు.మరిన్ని వివరాలకు సమాచార శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుల మొబైల్ నెంబర్.9949351678 లేదా అడ్వర్టైజ్మెంట్ సెక్షన్ అసిస్టెంట్ల మొబైల్ నెంబర్.8341468052/ 8096213239 లలో సంప్రదించవచ్చన్నారు. ప్రకటనలను తిజూతీ.బిజజీటలబిఏణఎజీతిశ్రీ.ఇ-నీఏ మెయిల్ కు పంపాలని కలెక్టర్ తెలిపారు.

రేవంత్‌రెడ్డి.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

ముస్తాబాద్ ,సెప్టెంబర్ 24: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో నిలిపేందుకు నిరంతరం శ్రమిస్తూ ప్రజల ఆదరణ పొందుతున్న సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మతిభ్రమించి అసత్య ఆరోపణలు చేస్తున్నాడని ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు మండిపడ్డారు. అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌పై ఇటీవల రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు.

ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన రేవంత్‌రెడ్డి చరిత్ర తెలంగాణ రాష్ట్రంలోని అందరికీ తెలుసన్నారు. గురువారం ఎంపీపీ స్వగృహంలో జరిగిన టీఆర్ఎస్ పార్టీ శ్రేణుల సమావేశం అనంతరం పార్టీ నాయకులు రాజీవ్‌చౌక్ వరకు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో ర్యాలీగా వెళ్లి ప్రధాన రహదారిపై దహనం చేశారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకొని మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్, మంత్ర

పద్దెనిమిది సంవత్సరాలు పైబడిన వారందరూ తప్పనిసరిగా కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోవాలి.

-అదనపు కలెక్టర్ రాజర్షి షా.

సంగారెడ్డి, సెప్టెంబర్ 24 (నేటినిజం ప్రతినిధి) గురువారం ఆయన కొండాపూర్ మండలము పెద్దమ్మ తాండ, జల్లి గుట్ట తాండా , బ్రహ్మంగారి తాండా, గడి మల్కాపూర్ మరియు మహమ్మదా పూర్ గ్రామ పంచాయతీ లలో ఇస్తున్న వాక్సినేషన్ ఈ ప్రక్రియను పరిశీలించాలి. ఆయా గ్రామాలలో వంద శాతం వాక్సినేషన్ పూర్తైనందుకు గాను ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్ , పంచాయతీ సెక్రటరీ, మెడికల్ సిబ్బందిని రాజర్షి సన్మానించారు. అన్ని గ్రామాలలో వంద శాతం వాక్సినేషన్ పూర్తి చేసి మండలము మొత్తం వంద శాతము పూర్తి చేయడానికి కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ సెక్రటరీలు డాక్టర్లు పాల్గొన్నారు.

ఏపీలోని స్కూళ్లపై కరోనా పంజా.. 19 మంది విద్యార్థులకు వైరస్

అమరావతి, సెప్టెంబర్ 24:ఆంధ్రప్రదేశ్ లోని పాఠశాలల్లో కరోనా కలకలం సృష్టిస్తోంది. ఆగస్టు 16న ప్రభుత్వం పాఠశాలలను పునః ప్రారంభించినప్పటి నుంచి పదుల సంఖ్యలో విద్యార్థులు, టీచర్లు కరోనా మహమ్మారి బారిన పడుతున్నారు. తాజాగా విశాఖ జిల్లా జి.మాడుగుల బాలుర ఆశ్రమ పాఠశాలలో కరోనా కలకలం రేపింది. మొత్తం 19 మంది విద్యార్థులకు వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. దీంతో ఆశ్రమ పాఠశాలకు అధికారులు వారం రోజుల పాటు సెలవు ప్రకటించారు. కరోనా సోకిన విద్యార్థులకు చికిత్స అందిస్తున్నారు. స్కూలు పరిశారాలను శానిటైజ్ చేసి.. ఇతరులకు సోకకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్కూల్స్ లో కరోనా కేసులు బయటపడడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

రైతుల ఆదాయాన్ని పెంచడానికి వ్యవసాయ ఎగుమతులకు ప్రాధాన్యత ఇవ్వాలి: శ్రీమతి శోభా కరంద్లాజే

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి రసాయన రహిత వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడిని, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించాల్సిన ఉంటుందని కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీమతి శోభా కరంద్లాజే అన్నారు.

బెంగళూరులో ఈ రోజు ఏపీఈడిఏ నిర్వహించిన వాణిజ్య ఉత్సవ్ లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వంట నూనెల రంగంలో మినహా మిగిలిన అన్ని రంగాల్లో దేశం స్వయం సమృద్ధి సాధించిందని అన్నారు. ఆయిల్ పామ్ రంగంలో ఆత్మ నిర్భరత సాధించడానికి కృషి జరగాలని ఆమె పేర్కొన్నారు. దీనికోసం ఆయిల్ పామ్ ను ఎక్కువగా సాగు చేసి నూనె శుద్ధి యూనిట్లను నెలకొల్పవలసి ఉంటుందని అన్నారు.

గత ఏడాది దేశంలో 305 మిలియన్ మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు, 326 మిలియన్ మెట్రిక్ టన్నుల పళ్ళు, కూరగాయలు ఉత్పత్తి అయ్యాయని శ్రీమతి శోభా వెల్లడించారు. కోవిడ్ వల్ల సమస్యలు ఎదురైనప్పటికీ దేశంలో రికార్డు స్థాయిలో వ్యవసాయ ఉత్పత్తులు దిగుబడి అయ్యాయని అన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్లో కర్ణాటక వెనుకబడి ఉందని మంత్రి అన్నారు. ఇతర దేశాల్లో డిమాండ్ ఎక్కువగా ఉన్న ఆహార ధాన్యాలు, పళ్ళు, కూరగాయలు కర్ణాటకలో ఉత్పత్తి అవుతున్నాయని ఆమె అన్నారు. నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ వీటిని ఎగుమతి చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రసాయనాలను ఎక్కువగా ఉపయోగించకుండా వ్యవసాయం సాగేలా చూడాలని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యతను ఎక్కువ చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని మంత్రి పేర్కొన్నారు. వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి కేంద్రం విడుదల చేస్తున్న నిధులను రాష్ట్రాలు సక్రమంగా వినియోగించి రైతులకు ప్రయోజనం కలిగించాలని మంత్రి సూచించారు. వ్యవసాయానికి అనువైన వాతావరణం కర్ణాటకలో ఉందని పేర్కొన్న మంత్రి భిన్న వాతావరణ పరిస్థితుల్లో పెరిగే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఎగుమతి చేయడానికి అనువైన వ్యవసాయ ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి పరిశోధన అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని శ్రీమతి శోభా అన్నారు.

ముఖ్య ఉపన్యాసం ఇచ్చిన వ్యవసాయ శాఖ అదనపు ముఖ్య కార్యదర్శి డాక్టర్ రాజ్‌కుమార్ ఖత్రి దేశంలో వ్యవసాయ రంగం అన్ని విధాలుగా అభివృద్ధి సాధించిందని అన్నారు. కర్ణాటక నుంచి వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి అనువైన పరిస్థితులు ఉన్నాయని అన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ రంగ అభివృద్ధికి కర్ణాటకలో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని హార్టికల్చర్, సెరికల్చర్ శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజేందర్ కుమార్ కటారియా తెలిపారు.

ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఏపీఈడిఏ దేశవ్యాప్తంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సంస్థ చైర్మన్ ఎం. అంగముత్తు అన్నారు. దీనిలో భాగంగా బెంగళూరులో వాణిజ్య ఉత్సవ్ ను ఏర్పాటు చేశామని అన్నారు. వ్యవసాయం,ఉద్యానవన రంగాలకు చెందిన అనేక మంది కర్ణాటక మరియు బెంగళూరులలో స్థిరపడ్డారని ఆయన అన్నారు.

నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్(బెంగళూరు) శ్రీ నీరజ్ కుమార్ వర్మ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (తంజావూరు)డైరెక్టర్ డాక్టర్ ఆనందరామకృష్ణన్, జాయింట్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్, (బెంగళూరు) హెచ్‌డి. లోకేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కింద విస్తృత కార్యక్రమాలు చేపట్టిన ఒ.ఎన్.జి.సి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భాన్ని పురస్కరించుకుని జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా పెట్రోలియం సహజవాయు మంత్రిత్వశాఖ కింద గల ఇంధన మహారత్న కంపెనీ అయిన చమురు సహజవాయు కార్పొరేషన్ లిమిటెడ్ (ఒ.ఎన్.జి.సి) పలు కార్యక్రమాలు చేపట్టింది. ఒ.ఎన్.జి.సి సంస్థ ఈ సందర్భంగా కేంద్రీయ విద్యాలయాలు, ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులకు దేశంలోని వివిధ ప్రాంతాలలో గల చమురు క్షేత్రాల సందర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. చమురు , సహజవాయు సంస్థ (ఒ.ఎన్.జి.సి) ఏర్పాటు చేసిన ఈ క్షేత్ర సందర్శన కార్యక్రమాలు దేశ వ్యాప్తంగా గల యువతలో చమురు, గ్యాస్ వ్యాపారానికి సంబంధించి మంచి ఆసక్తిని రేకెత్తించాయి. భారతదేశపు ఇంధన స్వాతంత్ర్యానికి ఇది ఎంతో కీలకమైన అంశం. అన్ని క్షేత్ర సందర్శనలు కోవిడ్ -19 ప్రోటోకాల్స్ ప్రకారమే ఏర్పాటు చేయడం జరిగింది.

ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కింద ఒ.ఎన్.జి.సి 25 బృందాలతో అధ్యయన సందర్శనలను ఏర్పాటు చేసేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందుకు సంబంధించి సెప్టెంబర్ 2021 నుంచి జనవరి 2022 వరకు ఒక్కొక్క బృందంలో 100 మంది వరకు ఉన్నారు. ఒఎన్‌జిసి ఇప్పటికే ఐదు బృందాల క్షేత్ర సందర్శనలను పూర్తి చేసింది. సెప్టెంబర్ 1 నుంచి 15 వరకు అధ్యయన సందర్శనలు ఐది విభిన్న ప్రదేశాలైన అహ్మదాబాద్, మెహసానా, అంక్లేశ్వర్, కాంబే, కావేరీలలో ఏర్పాటు చేసింది. ఈ పర్యటనలు విద్యార్థులను ఇంధన వ్యాపారానికి సంబంధించి వివిధ కార్యక్రమాలు తెలుసుకునేలా చేసింది. అలాగే వీటి వెనక వున్న సాంకేతికతలను తెలుసుకోవడానికి ఉపకరించాయి.

ఉత్తర గుజరాత్‌లో ఒ.ఎన్.జి.సికి గల మెహసానా క్షేత్రంఓ పఠాన్ ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజికి చెందిన 96 మంది విద్యార్థులను సొభాసన్ సెంట్రల్ ట్యాంక్ ఫార్మ్ (సిటిఎఫ్)కు నాలుగు బృందాలుగా తీసుకు వెళ్లి ఆయిల్ ఫీల్డ్‌లోని కార్యకలాపాలను వారికి వివరించడం జరిగింది.

ఒ.ఎన్.జి.సి కి చెందిన మెహసానా క్షేత్రంలో గల సీనియర్ టెక్నికల్ ఎగ్జిక్యుటివ్‌లు క్షేత్ర సందర్శనకు వచ్చిన విద్యార్థులతో మాట్లాడి వారికి ఇందుకు సంబంధించిన పలు అంశాలను వివరించారు. 2021 సెప్టెంబర్ 13-14 తేదీలలో ఈ క్షేత్ర సందర్శనలు ఏర్పాటు చేశారు.

ఒ.ఎన్.జి.సికి చెందిన కాంబే అసెట్ లూనెజ్ మ్యూజియంకు క, అభోల్ జునికి క్షేత్ర సందర్శన ఏర్పాట్లు చేసింది. మూడు బృందాలుగా ఎనిమిది, తొమ్మిది, పదోతరగతి విద్యార్థులకు క్షేత్ర సందర్శనలు ఏర్పాటు చేశారు. ఇందులో ఒక్కో బృందంలో 30 మంది విద్యార్థులు ఉన్నారు. సెప్టెంబర్ 13 నుంచి 15 వరకు ఈ క్షేత్ర సందర్శనలు ఏర్పాటు చేశారు. అంకలేశ్వర్ అసెట్ అంకలేశ్వర్ కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు స్టడీ విజిట్‌ను ఏర్పాటు చేసింది. ఒ.ఎన్.జి.సి కార్యకలాపాల కు సంబంధించి వెల్ సైట్ లు, సిటిఎఫ్, వర్క్ ఓవర్ రిగ్‌లు లను విద్యార్థులు చూసి వాటి గురించి తెలుసుకునే అవకాశం కల్పించడం జరిగింది.

మరో వంద మంది విద్యార్థులకు స్టడీ టూర్‌ను కావేరీ అసెట్‌లో సెప్టెంబర్ 1 నుంచి 15 మధ్య ఏర్పాటు చేశారు. ప్రస్తుత కోవిడ్ -19 పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మొత్తం 100 మంది విద్యార్థులను చిన్న చిన్న బృందాలుగా ఏర్పాటు చేసి ఒక్కో బృందంలో 10 మంది విద్యార్థులు ఉండేట్లు చూశారు. పుదుచ్చేరి ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన విద్యార్థులు ఈ ట్రిప్‌లో పాల్గొన్నారు. ప్రతి బ్యాచ్ విద్యార్థులతో పాటు ఆ కళాశాలకు చెందిన ఫాకల్టీకూడా వారి వెంట ఉన్నారు. విద్యార్థులను ఒ.ఎన్.జి.సి కి చెందిన కుథలం, నారిమానం ఉపరితల విభాగాలకు తీసుకువెళ్లి వారికి వాటి గురించి వివరించడం జరిగింది.

గ్యాస్ సిలిండర్ సబ్సిడీ కోసం త్వరలో కొత్త పథకం

హైదరాబాద్ , సెప్టెంబర్ 24:వంట గ్యాస్ సిలిండర్ సబ్సిడీ కోసం కేంద్ర ప్రభుత్వం కొత్త పథకం ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది.

ఈ మేరకు రెండు ప్రతిపాదనలను కేంద్రం పరిశీలిస్తోంది. ఇందులో మొదటి ప్రతిపాదన.. ఎలాంటి సబ్సిడీ లేకుండా గ్యాస్ సిలిండర్లను ఏ వినియోగదారుడికైనా అమ్మడం. రెండో ప్రతిపాదన.. ఎంపిక చేసిన కొందరు వినియోగదారులకు మాత్రమే సబ్సిడీతో గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయడం. ఈ మేరకు గ్యాస్ సబ్సిడీపై పరిమితులను కేంద్రం విధించవచ్చని సమాచారం.

ప్రతిపాదిత కొత్త పథకం ప్రకారం కుటుంబ వార్షిక ఆదాయం రూ. 10 లక్షలు, ఆపైగా ఉన్న కుటుంబాలకు గ్యాస్ సిలిండర్‌పై ఎలాంటి రాయితీ ఇవ్వరు. దీంతో అవసరమైన ప్రజలకే గ్యాస్ సబ్సిడీ ఇచ్చేందుకు ఇది దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తున్నది. మరోవైపు కరోనా నేపథ్యంలో అంతర్జాతీయగా ముడి చమురు, గ్యాస్ ధరలు పెరిగాయి. ఈ నేపథ్యంలో గత ఏడాది మే నుంచి ఎల్పీజీ సిలిండర్లపై సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం దాదాపుగా నిలిపివేసింది. గ్యాస్ రాయితీలను కూడా బాగా తగ్గించింది. 2020 ఆర్థిక ఏడాదిలో గ్యాస్ సిలిండర్లపై రూ. 24,468 కోట్ల సబ్సిడీ ఇవ్వగా, 2021 ఆర్థిక సంవత్సరంలో ఇది కేవలం రూ. 3,559 కోట్లు మాత్రమే.

వైద్య ఆరోగ్యశాఖలో 14,200 పోస్టుల భర్తీకి సీఎం జగన్ గ్రీన్ సిగ్నల్

అమరావతి, సెప్టెంబర్ 24:వైద్య ఆరోగ్య శాఖపై ఏపీ సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సిబ్బంది కొరత లేని ప్రభుత్వాసుపత్రిలలో పటిష్ట చర్యలకు జగన్ నాంది పలికారు. వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న సుమారు 14,200 పోస్టుల భర్తీకి సీఎం జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి వైద్యకళాశాల, బోధనాసుపత్రుల వరకూ అన్నీ ఖాళీలను భర్తీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

అక్టోబరు నుంచి ప్రక్రియ ప్రారంభించి నవంబర్ 15 నాటికి ముగించాలని సీఎం జగన్ పేర్కొన్నారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బంది కొరత ఉండకూడదని స్పష్టం చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చుచేసి ఆస్పత్రులను నిర్మిస్తున్నామని.. తీరా అక్కడ చూస్తే.. సిబ్బంది లేక రోగులకు సేవలు అందని పరిస్థితి ఉందని సీఎం జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి ఇలాంటి సమస్యలే మనం నిత్యం చూస్తున్నామని.. ఇకపై దీనికి చెక్ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యం కోసం భారీగా ఖర్చులు చేయాల్సిన పరిస్థితి పోవాలని.. ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందాలని సీఎం జగన్ పేర్కొన్నారు.

కర్ణాటక ఉత్తమ శాసనసభ్యుడిగా.. బీఎస్ యెడియూరప్ప

బెంగళూరు, సెప్టెంబర్ 24:: కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యెడియూరప్పను 2020-21 సంవత్సరానికి ఉత్తమ శాసనసభ్యుడిగా ఆ రాష్ట్ర శాసనసభ ఎంపిక చేసింది.

ఈ నేపథ్యంలో ప్రత్యేక అతిథిగా విచ్చేసిన లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఆయనకు జ్ఞాపికను బహూకరించారు.

లోక్ సభ, రాజ్యసభలో ఏటా అందించే ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డుల మాదిరిగా ఈ ఏడాది నుంచి కర్ణాటక శాసనసభ సభ్యులకు ఉత్తమ శాసనసభ్యుడి అవార్డు ఇచ్చే ఒరవడికి శ్రీకారం చుట్టినట్లు కర్ణాటక అసెంబ్లీ స్పీకర్ విశ్వేశ్వర హెగ్డే కగేరి తెలిపారు.

అనంతరం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కర్ణాటక అసెంబ్లీలో ప్రసంగించారు. మనం ఏర్పాటు చేసుకున్న చట్టాలపై విస్తృతమైన చర్చలు జరుపడం మన విధి అని అన్నారు. ఏర్పడిన చట్టాలపై ఎలాంటి ప్రశ్నలు, సందేహాలు లేవనెత్తకుండా ఎమ్మెల్యేలు మరింత చురుకుగా సభా కార్యకలాపాల్లో పాల్గొనాలని ఆయన సూచించారు.

కాగా, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రసంగం కోసం నిర్వహించిన ఉమ్మడి సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ బహిష్కరించింది.

ఇలాంటిది మునుపెన్నడూ జరుగలేదని అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సిద్దరామయ్య అన్నారు.

కర్ణాటక శాసనసభలో కొత్త విధానాన్ని సృష్టించడానికి బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు.

మహిళలకు గుడ్ న్యూస్: కాస్త దిగివచ్చిన బంగారం ధరలు..

హైదరాబాద్ , సెప్టెంబర్ 24:బంగారం ధరలు ఊగిసలాడుతున్నాయి. ప్రస్తుతం పసిడి, వెండి ధరల్లో ప్రతిరోజూ మార్పులు, చేర్పులు చేసుకుంటాయి. మార్కెట్లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుముఖం పడుతుంటాయి. అందుకే బంగారం, వెండి ప్రియులు వాటి ధరలవైపు ప్రత్యేకంగా దృష్టిపెడుతుంటారు. ఇండియాతో పాటు ప్రపంచంలో ఎక్కడైనా బంగారానికి డిమాండ్ ఎప్పుడూ ఉంటుంది. ఇక మన ఇండియాలో జరిగే పెళ్లిళ్ల సీజన్‌లో పసిడికే డిమాండ్ ఎక్కువ. అయితే? గత కొన్ని రోజులుగా పెరుగుతూ, కొద్దిగా తగ్గుతూ వచ్చిన బంగారం ధరల్లో ఈరోజు భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. బంగారం ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో ధరలు ఇలా ఉన్నాయి. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 10 తగ్గి రూ. 43,590 కి చేరింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 10 తగ్గి రూ. 47,550 కి చేరిది. దేశీయంగా మార్కెట్లు తిరిగి క్రమంగా పుంజుకోవడంతో బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ఇక అటు? వెండి ధరలు కూడా కాస్త తగ్గాయి. కిలో వెండి ధర రూ. 200 తగ్గి రూ. 64,900 వద్ద కొనసాగుతోంది.

నాన్ వెజ్ ప్రియులకు గుడ్ న్యూస్? ప్రభుత్వ పరిధిలో మాంసం షాపులు

హైదరాబాద్ , సెప్టెంబర్ 24:తెలంగాణలోని అన్ని మాంసం దుకాణాలను ప్రభుత్వ పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తున్నది. వినియోగదారునికి సరసమైన ధరల్లో పరిశుద్ధమైన మాంసం అందించడం లక్ష్యంగా పశుసంవర్ధకశాఖ చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగానే మొదటగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా కబేళాలు లేదా మేకల వధశాలలు ఏర్పాటు చేయనున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలో ఒకటి లేదా రెండు, జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రతీ జోన్ లో ఒక్కొక్కటి చొప్పున ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తోంది. వీటిని అక్కడ స్థానికంగా ఉండే మటన్ షాపులకు లింక్ చేయనున్నారు. అక్కడి నుంచే మాంసం సరఫరా చేస్తారు. దుకాణదారులు ప్రభుత్వం అందించిన మాంసాన్నే విక్రయించాల్సి ఉంటుంది.

దీనిద్వారా వినియోగదారులకు శుద్ధమైన మాంసం అందడంతోపాటు, తక్కువ ధరకు లభించే అవకాశం ఉంటుంది. మాంసం దుకాణాల్లో శుభ్రత పాటించేలా నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. మాంసం శుద్ధిగా ఉండేలా దుకాణాల్లో రిఫ్రిజిరేటర్‌ను కూడా అందుబాటులో ఉంచుతారు. దుకాణాల ఆధునీకరణకు అవసరమైతే బ్యాంకుల నుంచి రుణం కూడా ఇప్పించేందుకు చర్యలు తీసుకోనున్నారు.

ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో సుమారు 10 వేల దాకా మటన్ షాపులు ఉండగా.. రెండువేల దుకాణాలకు మాత్రమే ప్రభుత్వ అనుమతి ఉన్నది. ఈ నేపథ్యంలో ఈ షాపులన్నింటినీ ప్రభుత్వ ఆధీనంలోకి తేవాలని భావిస్తున్నారు. తెలంగాణలో మత్స్యసంపద భారీగా పెరిగినప్పటికీ.. మత్స్యకారులకు మాత్రం అనుకున్న స్థాయిలో ఆదాయం రావడం లేదనే అభిప్రాయం ఉంది. మత్స్యకారులకు దక్కాల్సిన లాభాలను దళారులు దోచుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో దళారులకు చెక్ పెట్టడంతోపాటు మత్స్యకారులకు లాభాలు అందించేలా ప్రభుత్వమే నేరుగా చేపలను కొనుగోలు చేసి.. విక్రయించాలని యోచిస్తున్నది. హోటళ్లు, రెస్టారెంట్లకు కూడా ప్రభుత్వం నుంచే సైప్లై చేసేలా చర్యలు తీసుకోనున్నారు.

అధికారికంగా చాకలి ఐలమ్మ జయంతి నిర్వహణ....!

-జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

సంగారెడ్డి, సెప్టెంబర్ 24 (నేటినిజం ప్రతినిధి) ఈ నెల 26న వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని ప్రభుత్వ ఉత్సవంగా ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు. ఆ మేరకు జిల్లాలో ఈ నెల 26న చాకలి ఐలమ్మ జయంతోత్సవంను నిర్వహించనున్నట్లు తెలిపారు.

సంగారెడ్డి లోని సమీకృత కలెక్టరేట్ పక్కన గల వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి 26 న ఉదయం 10:30 గంటలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మంత్రి ,పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు ,అన్ని వర్గాల ప్రతినిధులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

కోవాగ్జిన్‌కు త్వరలోనే డబ్ల్యూహెచ్‌వో ఆమోదం: మంత్రి భారతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24: భారత్ బయోటెక్ సంస్థకు చెందిన కోవాగ్జిన్ కోవిడ్ టీకాకు త్వరలోనే ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అత్యవసర వినియోగం కింద ఆమోదం దక్కుతుందని కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ తెలిపారు. ఓ రిపోర్టర్ వేసిన ప్రశ్నకు బదులిస్తూ ఆమె ఈ సమాధానం ఇచ్చారు. కోవాగ్జిన్ టీకాకు ఇంకా డబ్ల్యూహెచ్‌వో అనుమతి దక్కని విషయం తెలిసిందే. అయితే ట్రయల్స్‌కు సంబంధించిన డేటాను ఆ కంపెనీ రెండు నెలల క్రితమే ప్రపంచ ఆరోగ్య సంస్థకు సమర్పించింది. డేటాను పరిశీలిస్తున్న డబ్ల్యూహెచ్‌వో.. ఈ నెలలో కోవాగ్జిన్‌కు అత్యవసర అనుమతి ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.

ఆహ్వానము

"స్వేచ్ఛ" - సాహిత్య సామాజిక సేవా సంస్థ కోరుట్ల వారి ఆధ్వర్యంలో

శ్రీమతి కటుకం కవిత రచించిన

కైత కౌముది

పుస్తకావిష్కరణ కార్యక్రమం

తేది: 26-09-2021 ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు

వేదిక :- పద్మశాలి కళ్యాణ భవనము (మినీ ఆడిటోరియం), గాంధీ రోడ్, కోరుట్ల

సభాధ్యక్షులు : శ్రీ రాస భూమయ్య గారు అధ్యక్షులు, స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవా సంస్థ

ముఖ్య అతిథి & పుస్తకావిష్కర్త : శ్రీ దాస్యం సేనాధిపతి గారు ప్రముఖ కవి, విమర్శకులు

కృతి కర్త : శ్రీమతి కటుకం కవిత గారు తెలుగు ఉపాధ్యాయురాలు

విశిష్ట అతిథులు : శ్రీ గుండేటి రాజు గారు కళాశ్రీ అర్స్ అభినేత
శ్రీ పొటారి చిన్నరాజన్న గారు కవి, రచయిత
శ్రీ గోస్కుల రమేష్ గారు కైతికాలు ప్రక్రియ రూపకర్త
శ్రీ మద్దిరాల గణేష్ గారు ప్రధానోపాధ్యాయులు, ZPHS ఇబ్రహీంపట్నం

గౌరవ అతిథులు : శ్రీ రుద్ర శ్రీనివాస్ గారు పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు
శ్రీ కడకుంట్ల సదాశివరాజు గారు అడ్వకేట్, POPA అధ్యక్షులు, కోరుట్ల
శ్రీ జక్కుల ప్రసాద్ గారు పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షులు, కోరుట్ల
శ్రీ ఎక్కల్‌దేవి నవీన్ కుమార్ గారు పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం యువత అధ్యక్షులు, కోరుట్ల

ఆత్మీయ అతిథులు : శ్రీమతి వుజగిరి జమున గారు తెలంగాణ జాగృతి మహిళా విభాగం జిల్లా కన్వీనర్
శ్రీమతి మద్దెల సరోజన గారు కవయిత్రి, గాయకురాలు
శ్రీ చెన్న విశ్వనాథం గారు సి. ప్రభాకర్ స్మారక గ్రంథాలయం అధ్యక్షులు
శ్రీ బట్టు హరికృష్ణ గారు భారతీ సాహిత్య సమితి ప్రధాన కార్యదర్శి
శ్రీ కటుకం గణేష్ గారు కోరుట్ల సిటికేబుల్ రిపోర్టర్
శ్రీ పిన్నంశెట్టి శ్రీధర్ గారు కరస్పాండెంట్, సూర్యోదయ స్కూల్, కోరుట్ల

పుస్తక సమీక్ష : శ్రీ కటుకోజ్వల మనోహరాచారి గారు కవి, కథా రచయిత

స్వాగత వచనాలు : శ్రీ పిన్నంశెట్టి భానుమూర్తి గారు భాషా పండితులు

ఇట్లు

స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవా సంస్థ

యాసంగి పంటమార్పిడి విధానంపై రైతులకు అవగాహన సదస్సు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 24:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ మండలం వట్టెంల గ్రామంలో మండల వ్యవసాయ ఆధ్వర్యంలో యాసంగి 2021-2022 పంటమార్పిడి విధానంపై రైతు వేదిక భవనంలో రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్లు అర్టికల్చర్ అధికారి పాల్గొని రైతులకు అవగాహన కలిపించారు. రైతులు ఎప్పుడు ఓకేరకం పంట వేయకుండా పంటమార్పిడి విధానాన్ని పాటించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెడుతున్న ఆయిల్ ఫామ్ సాగును రైతులు ఎంపిక చేసుకోవాలని అన్నారు. ఎప్పుడు వరి పత్తి పంటలే కాకుండా పప్పు దినుసులు కూరగాయలు పండ్ల మొక్కలు వంటివి పెంచుతు రైతులు లాభాలు గడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ ఉప సర్పంచ్ రైతులుతదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు

డిచ్‌పల్లి, సెప్టెంబర్ 24: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్‌గా నియమితులైన నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్‌ను హైదరాబాద్ బస్ భవన్‌లో శుక్రవారం ప్రభుత్వ విప్, కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నష్టాల్లో నడుస్తున్న ఆర్టీసీని లాభాల బాటలోకి తెచ్చేందుకు సంస్థకు, ప్రభుత్వానికి పూర్తి సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఉమ్మడి జిల్లాకు ఉన్నత పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఏపీ కరోనా అప్ డేట్: కొత్తగా 1,246 కేసులు

అమరావతి, సెప్టెంబర్ 24:ఆంధ్రప్రదేశ్ లో కరోనా కేసులు స్థిరంగా కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో 55,323 మందికి పరీక్షలు నిర్వహించగా.. 1,246 మందికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. అదే సమయంలో 1,450 మంది కరోనా నుంచి పూర్తిగా కోలుకోగా.. మరో 10 మంది మృతి చెందారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు నమోదైన కేసుల సంఖ్య 20,44,490కి చేరింది. ఇందులో 20,16,837 మంది కోలుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 13,535 యాక్టివ్ కేసులు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 14, 118 మంది ప్రాణాలు కోల్పోయారు. కోవిడ్ వల్ల చిత్తూరు, కృష్ణా జిల్లాల్లో ఇద్దరు, తూర్పుగోదావరి, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున మరణించారు.

విలీనంతోనే కంటోన్మెంట్ అభివృద్ధి

హైదరాబాద్ , సెప్టెంబర్ 24:సికింద్రాబాద్ పరిధిలోని కంటోన్మెంట్ ప్రాంతా న్ని జీహెచ్ఎంసీలో విలీనం చేస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పశు సంవర్ధక, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని రసూల్‌పుర కృష్ణ కాలనీలో కట్ట మైసమ్మ సిల్వర్ కాంపౌండ్ రూ. 17.36 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన జీ+3 అంతస్తులు గల 8 బ్లాకులలో నిర్మించిన 168 డబుల్ బెడ్రూం ఇళ్లను హోం మంత్రి మహమూద్ అలీ, కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి, శాసన సభ్యులు సాయన్నలతో కలిసి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రాంతం కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న కారణంగానే అభివృద్ధికి దూరంగా ఉందని, ఇకడ పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ అధికారులు ఏ మాత్రం నిధులు తెచ్చే అవకాశం లేదన్నారు. కంటోన్మెంట్ ఏరియా చుట్టు ప్రకల ప్రాంతం ఎంతో అబివృద్ధి చెందినట్లు, జీహెచ్ఎంసీలో విలీనమైతే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతాయన్నారు. కంటోన్మెంట్ ఏరియా పది వేల ఎకరాల విస్తీర్ణంలో ఉంటుందని జీహెచ్ఎంసీలో విలీనమైతే పేదలకు మరిన్ని గృహాలు నిర్మించి ఇవ్వవచ్చని పేర్కొన్నారు. తద్వారా పేదలు గొప్పగా బ్రతికే అవకాశం ఏర్పడుతుందని మంత్రి తెలిపారు. ఇంకా మిగిలిపోయిన లబ్దిదారులకు 56 గృహాలను మంత్రి మంజూరు చేశారు. ఈ సందర్భంగా మంత్రులు 168 మంది లబ్దిదారులకు ఇళ్ల పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జీహెచ్ఎంసి హౌసింగ్ ఓఎస్డీ శంకరయ్య, ఆర్డీఓ వసంత, మారెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాత చాలా ప్రాంతాలు వృద్ధి చెందా యి. కంటోన్మెంట్ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారు. పేదలు ఆత్మాభిమానంతో గొప్పగా బతకాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం. అందుకే రెండు పడకల ఇండ్లు, కాలనీకి విద్యుత్తు, తాగునీరు, సీసీ రోడ్ల సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ? మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

దేశంలో ఎక్కడా లేని విధంగా ..

దేశంలో మరెకడా లేని విధంగా రెండు పడకల గదులను తెలంగాణ ప్రభుత్వం నిర్మి స్తూ నిరుపేదలకు అందిస్తుంది. సబ్బండ వర్గాల అభివృద్ధికి అనే క సంక్షేమ కార్యక్రమాలు ప్రభు త్వం అమలు చేస్తుంది. ప్రధానంగా రైతు బంధు, రైతు బీమా పథకాలతో పాటు ఆసరా పింఛన్లు, షాదీ ముబారక్ లాంటి పథకాలు దేశంలో మరెకడా లేవు. ఇది తెలంగాణ ప్రభుత్వం ఘనత. ? హోం మంత్రి మహమూద్ అలీ

తెలంగాణతోనే అభివృద్ధి

గతంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా కంటోన్మెంట్ ప్రాంతానికి నిధులు మంజూరు కాక అభివృద్ధి జరగలేదు. రాష్ట్ర ప్రభు త్వం ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తుం ది. ధనవంతులు నివసించే గృహాల మాదిరిగానే తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం గృహాలను పేదలకు అందజేస్తుంది. ? మంత్రి మల్లారెడ్డి

పండగ వాతావరణంలో..

గతంలో ఈ కాలనీ ప్రజలకు ఆడ పిల్లలను ఇవ్వడానికి ఎవ్వ రూ ముందుకు రాలేదు. ముఖ్యమంత్రి కృషి మేరకు పేదలకు రెండు పడకల గృహాలను నిర్మిం చి అందజేయడం ఒక పండుగ. పేదల కోసం ఎకడా లేని విధంగా వినూత్న సంక్షే మ పథకాలను కేసీఆర్ అమలు చేస్తున్నారు. ? ఎమ్మెల్యే సాయన్న

ఆనందంగా ఉంది..

గతంలో 30 గజాల స్థలంలో నే చిన్న గూడుండేది. అది ఇరుకుగా ఉండటంతో చాలా ఇబ్బందులు పడ్డాం. ప్రభుత్వం అనుకున్నట్లుగానే డబుల్ బెడ్రూం కట్టియ్యడం ఆనందంగా ఉంది. దీంతో మా కల సాకారమైంది. ఇందుకు కృషి చేసిన సీఎం సారుకు ఎమ్మెల్యే సాయన్నకు ధన్యవాదాలు.- మున్తాజ బేగం, సిల్వర్ కంపౌండ్ రసూల్‌పురా

మేడలాంటి ఇండ్లు ఇచ్చారు..

ఇంతకు ముందు ఇరుకైన స్థలా లు, పూరి గుడిసెల్లో ఉండేవా ళ్లం. సీఎం కేసీఆర్ పుణ్యమా అని మేడలాంటి ఇండ్లు వచ్చా యి. చాలా ఆనందంగా ఉంది. ఎంతో సంతోషంగా గృహ ప్రవేశాలు చేసుకున్నం. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సాయన్నకు ఎంతగానో రుణపడి ఉంటాం. ? పి.నర్సింగ్, సిల్వర్ కంపౌండ్, రసూల్‌పురా

పలు మండలాల్లో కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులుగా నియామకం

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 24:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ కిసాన్ సెల్ అధ్యక్షులుగా ఇటిక్యాల లింగయ్య నియామకం అయ్యారు అలాగే వేములవాడ రూరల్ కిసాన్ సెల్ అధ్యక్షుడిగా చేన్నారి గోవర్ధన్ రెడ్డిచందుర్తి కిసాన్ సెల్ అధ్యక్షులు గా బాణాల రవీందర్ రెడ్డికోనరావుపేట కిసాన్ సెల్ అధ్యక్షులు గా ముద్దం సత్యంరాజన్న సిరిసిల్ల జిల్లా కిసాన్ సెల్ జనరల్ సెక్రెటరీగా బోయిని దేవరాజ్‌జాయింట్ సెక్రెటరీగా అనుముల మల్లేశం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుశుక్రవారం రోజున వేములవాడ ఆది శ్రీనివాస నివాసంలో వీరికి నియామక పత్రం కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుల జగన్మోహన్ రెడ్డిలు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొడుముంజ సర్పంచ్ రాజు వేములవాడ అర్బన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్ ,పెళ్లి కనకయ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు

ఇండ్ల స్థలాలను క్రమబద్ధీకరిస్తాం

హైదరాబాద్ , సెప్టెంబర్ 24:పేద ప్రజలు నివసిస్తున్న నివాసాల రెగ్యులరైజ్‌తో వారి జీవితాల్లో వెలుగులు నింపేలా అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించారు. గురువారం మాసాబ్ ట్యాంక్‌లోని తన కార్యాలయంలో రెవెన్యూ, జీహెచ్ఎంసీ, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో కలిసి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నికింద్రాబాద్ డివిజన్‌లో 2304 మందికి 2,07,449 గజాల స్థలాన్ని లీజుకు ఇచ్చామని, ఇందులో 1740 స్థలాలకు సంబంధించి రెగ్యులరైజ్ కోసం జీవో 816 కింద దరఖాస్తులు రాగా, 1472 రెగ్యులరైజ్ చేశామన్నారు.

ఇంకా 56 స్థలాలు నిబంధనల ప్రకారం రుసుము చెల్లించకపోవడంతో, 215 స్థలాలకు సంబంధించి కోర్టులో కేసులు, ఇతర కారణాలతో 511 స్థలాల రెగ్యులరైజేషన్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం నూతన మార్గదర్శకాలు జారీ చేయనున్నందున అప్పటి ధరను పరిగణలోకి తీసుకొని రెగ్యులరైజ్ చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. వివిధ ప్రాంతాల్లో గత 50 ఏండ్లుగా ఎంతోమంది పేద ప్రజలు ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్నారని, తమ స్థలాలను రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతున్నారని, వారి సమస్యలకు పరిషారం చూపాలన్నారు.

పేద ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనతో సీఎం కేసీఆర్ ఉన్నారని, అందులో భాగంగానే మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అధ్యక్షతన క్యాబినెట్ సబ్ కమిటీని కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలపై సమగ్ర సమాచారాన్ని క్యాబినెట్ సబ్ కమిటీ అధ్యక్షుడు కేటీఆర్ దృష్టికి, సమావేశం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. త్వరలో జరగనున్న క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చించాల్సిన అంశాలపై సమీక్షించేందుకు ముందస్తు సమావేశం ఏర్పాటు చేసినట్లు మంత్రి వివరించారు.

లబ్ధిదారులందరికీ న్యాయం చేస్తాం : మంత్రి

నానత్‌నగర్ పరిధిలోని జీరా కాంపౌండ్‌లో 134 గృహాలున్నాయి. 1994లో జీవో 816 కింద రెగ్యులరైజ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. జీఓ గడువు ముగిసి పెండింగ్‌లో పెట్టారని మంత్రి చెప్పారు.

9 ప్రాంతాల్లో 485 మున్సిపల్ సర్వీస్ క్వార్టర్స్ ఉన్నాయి. రెగ్యులరైజ్ చేయాలని అక్కడ నివసిస్తున్న వారు కోరుతున్నారు. వీటిలో సుల్తాన్‌షాహీ, హైదర్‌బస్తీ, న్యూ బోయిగూడలో జీఓ 58 ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కు ఎన్ఓసీ ఇవ్వడం జరిగిందని మంత్రి వివరించారు.

ఆదయ్యనగర్‌లో 380, రెవెన్యూ, జీహెచ్ఎంసీ స్థలాలు ఉన్నాయి.. రాంగోపాల్‌పేటలో 691, ఎవరి ఆధీనంలో ఉన్నాయనే సమగ్ర న్యూబోయగూడలో 66 ఇండ్లు. 1961లో సమాచారం సేకరించాలని మంత్రి అప్పటి జీహెచ్ఎంసీ అధికారులు మారెట్ ఆదేశించారు. ఎప్పుడో నిర్ణయించిన లీజు ధర రూ. 1489 లకు లబ్ధిదారులకు ధరను ప్రస్తుత మారెట్ ధరలకు విక్రయించాలని నిర్ణయించారని మంత్రి అనుగుణంగా పెంచేందుకు ఉన్నాశాలను తెలిపారు. పరిశీలించాలన్నారు. సమావేశంలో జీరా కాంపౌండ్‌లోని దేవాదాయ మున్సిపల్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శాఖకు చెందిన 2350 చదరపు మీటర్ల అరవింద్ కుమార్, మున్సిపల్ సెక్రటరీ స్థలంలో 70 మంది ఇండ్లు నిర్మించుకొని సుదర్శన్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేశ్ ఉంటున్నారు. ఇకడ డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కుమార్, కలెక్టర్ శర్మన్, సీసీఎల్ఏ అసిస్టెంట్ నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన చర్యలు సెక్రటరీ కిషన్ రావు, అడిషనల్ కమిషనర్ తీసుకోవాలని సూచించారు. విజయలక్ష్మి, దేవాదాయ శాఖ ఆర్‌జేసీ లీజు స్థలాలపై ప్రత్యేక దృష్టి.. రామకృష్ణ, ఆర్డీఓలు వసంత, వెంకటేశ్వర్లు హైదరాబాద్ పరిధిలో ఎకడెకడ లీజుపై తదితరులు పాల్గొన్నారు.

ఫిజికల్ డైరెక్టర్స్‌కు ప్రిన్సిపాల్స్‌గా పదోన్నతి కల్పించండి

హైదరాబాద్ , సెప్టెంబర్ 24: రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ కాలేజీల్లో ఫిజికల్ డైరెక్టర్స్?గా విధులు నిర్వహిస్తున్న వారికి ప్రిన్సిపాల్స్?గా పదోన్నతి కల్పించాలని కోరుతూ జూనియర్, డిగ్రీ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్? అసోసియేషన్ ప్రతినిధి బృందం శుక్రవారం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సోమన్న మాట్లాడుతూ ఉన్నత విద్యా ర్హతలు, డాక్టరేట్ డిగ్రీలు పొంది గత 30 ఏండ్లుగా ఫిజికల్ డైరెక్టర్లుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రిన్సిపాల్స్?గా ప్రమోషన్ కల్పించలేదన్నారు.

విద్యార్థుల మానసిక వికాసానికి కృషి చేస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడంలో ఫిజికల్ డైరెక్టర్స్? ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి సానుకూలంగా స్పందించి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి పదోన్నతి కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపినట్లు ఆయన చేప్పారు. మంత్రిని కలిసిన వారిలో డాక్టర్ జగన్మోహన్, బి.లక్ష్మయ్య, డాక్టర్ బాలరాజు, డాక్టర్ సురేష్‌రెడ్డి, నర్సింగ్‌రావు ఉన్నారు.

ఆగ్రహం డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆవిర్భావ వేడుకలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 24:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. వడ్డూరి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విధిగా పాల్గొనాలని అన్నారు ఎన్ ఎస్ ఎస్ అధికారి డా. టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ ఒక ముఖ్య సాధనంగా ఉపయోగపడుతుందని అన్నారు అనంతరం శ్రమదానంతో పాటు మొక్కలు నాటారు . ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి డా. శ్రీనివాస్, కళాశాల ఏవో అమ్జద్ అలీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల

హైదరాబాద్ , సెప్టెంబర్ 24:రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద యువతుల కోసం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు వరం లాంటివని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్‌బలాల అన్నారు. సైదాబాద్ మండలం పరిధిలోని సలీంనగర్, అప్జల్ నగర్, ముసారాంబాగ్, శాలివాహననగర్, గడ్డిఅన్నారం కాలనీ, రెడ్డి కాలనీ, సైదాబాద్ కాలనీలకు చెందిన లబ్ధిదారులకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.

షాదీముబారక్-24, కల్యాణలక్ష్మి -16 చెక్కులను ఎమ్మెల్యే అహ్మద్ బలాల తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అహ్మద్ బలాల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పేదప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ మండల ఆర్ఐ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతుల కల్పనకు కృషి : మంత్రి తలసాని

హైదరాబాద్ , సెప్టెంబర్ 24:ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ లైబ్రరీని ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, సీఈఓ అజిత్‌రెడ్డి లు.

మారేడ్‌పల్లి : ప్రభుత్వ పాఠశాలలను సమగ్ర అభివృద్ధి చేయడంతో పాటు, విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులను కల్పించేందుకు కృషి చేస్తున్నామని పశుసంవర్ధక మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్, డిజిటల్ లైబ్రరీని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు

ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ హెచ్చార్డీ సమావేశంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడంలో భాగంగా ఇప్పటికే పలు మార్లు సంబంధిత అధికారులతో కలిసి ఈ పాఠశాలను సందర్శించడం జరిగిందన్నారు. పాఠశాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంకల్పించి దాతల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా వ్యాపార వేత్త హిమాన్షు సహకారంతో సమకూర్చిన 2 లక్షల రూపాయల విలువ చేసే ఆర్వో ప్లాంట్, 5 లక్షల వ్యయంతో మరో దాత సమకూర్చిన డిజిటల్ లైబ్రరీని ప్రారంభించడం జరిందన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు.

హంగామా హైలైఫ్‌తో గతంలో ఎన్నడూ లేనట్టి రీతిలో వినోదాన్ని ఆస్వాదించండి

హైదరాబాద్ , సెప్టెంబర్ 24: హంగామా నుంచి అందుబాటు ధరలలో జీవనశైలి ఉత్పత్తులు, 2199 రూపాయలు మరియు 4999 రూపాయల ధరల శ్రేణిలోని ఈ ఉత్పత్తులలో బ్లూటూత్ హెడ్‌ఫోన్లు, ట్రూలీ వైర్‌లెస్ ఇయర్ బడ్స్, నెక్ బ్యాండ్స్, బ్లూ టూత్ స్పీకర్లు వంటివి భాగంగా ఉంటాయి. అమెజాన్ ఇండియా,ఫ్లిప్‌కార్ట్‌పై లభ్యం ప్రతి కొనుగోలుపై వినియోగదారులు హంగామా మ్యూజిక్ మరియు హంగామా ప్లే పై వార్షిక చందా పొందగలరు ; చందాలను ప్రతి ఉత్పత్తితో పాటుగా అందించే ఎన్ఎఫ్‌సీ కార్డుల ద్వారా యాక్టివేట్ చేసుకోవచ్చు. ఇండియా, సెప్టెంబర్ 2021 : భారతదేశంలో సుప్రసిద్ధ డిజిటల్ వినోద సంస్థ హంగామా తమ లైఫ్‌స్టైల్ బ్రాండ్ హంగామా హై లైఫ్‌ను ఆవిష్కరించింది. వినియోగదారులు ఇప్పుడు మహోన్నతమైన వినోద అనుభవాలను వీటిద్వారా పొందగలరు. ఈ శ్రేణిలో అత్యంత సహజంగా డిజైన్ చేసిన వినియోగదారుల సాంకేతిక ఉత్పత్తులు అయినటువంటి బ్లూటూత్ హెడ్‌ఫోన్స్, ట్రూలీ వైర్‌లెస్ ఇయర్‌బడ్స్, నెక్ బ్యాండ్స్, బ్లూ టూత్ స్పీకర్లు ఉంటాయి. ప్రతి కొనుగోలుతో వినియోగదారులు హంగామా మ్యూజిక్, హంగామా ప్లే కోసం వార్షిక చందాలను పొందగలరు. హంగామా మ్యూజిక్ మరియు వీడియో స్ట్రీమింగ్ వేదికలు వినియోగదారులకు సమగ్రమైన వినోద ప్యాకేజీని అందిస్తాయి. ఈ చందాలను యాక్టివేట్ చేసుకోవడానికి వినియోగదారులు తమ ఎన్ఎఫ్‌సీ?కంపాటబల్ ఉపకరణాలను ప్రత్యేకమైన ఎన్ఎఫ్‌సీ కార్డులపై ట్యాప్ చేయాల్సి ఉంటుంది. వీటిని ప్రతి ఉత్పత్తితో పాటుగా అందిస్తారు. ఇలా కాకుండా వారు క్యుఆర్ కోడ్ వినియోగించడం ద్వారా కూడా యాక్టివేట్‌చేయవచ్చు. ఇవి 2199 రూపాయల నుంచి 4999 రూపాయల శ్రేణిలో అమెజాన్‌ఇండియా, ఫ్లిప్‌కార్ట్‌పై లభ్యమవుతాయి. హంగామా లైఫ్ గురించి నీరజ్ రాయ్, ఫౌండర్ అండ్ సీఈవో, హంగామా డిజటల్ మీడియా మాట్లాడుతూ "ఈ లైఫ్‌స్టైల్ టెక్నాలజీ విభాగం, అసాధారణ అవకాశాలను అందించనుంది మరియు హై లైఫ్ ఇప్పుడు హంగామా యొక్క వాగ్దానం అయినటువంటి అసాధారణ వినోద సేవలు మరియు ఉత్పత్తులు అందిస్తామనే వాగ్దానమూ చేస్తుంది. ఈ శ్రేణి యొక్క సాంకేతిక ప్రమాణాలు, సహేతుకమైన ధరలతో మిళితం కావడంతో అత్యున్నతమైనప్పటికీ, అందుబాటు శ్రేణిలో అనుభవాలను పొందాలనుకునే వినియోగదారులకు ఆసక్తికరమైన ప్రతిపాదనగా నిలుస్తుంది. రాబోయే సంవత్సరానికల్లా మా ఉనికిని ఐదు విభాగాలకు విస్తరించనున్నాం" అని అన్నారు. రాబోయే కాలంలో హంగామా లైఫ్ ఉత్పత్తులలో మొబైల్,ల్యాప్‌టాప్ యాక్సరీలు, ఫ్యాషన్ ఉత్పత్తులు, యుటిలిటీ ఉత్పత్తులు వంటివి ఉండనున్నాయి

'అండ్ ది కాక్రోచెస్' తారక్ మెహతా కా ఛోటా చష్మా 2 'సోనియే!' ఫెస్టివ్ ప్రోగ్రామింగ్ లైన్-అప్

హైదరాబాద్ , సెప్టెంబర్ 24: ముంబయి: పిల్లలకు వారికి ఇష్టమైన విస్తృత శ్రేణిలోని ఫేవరిట్ షోస్ మరియు కేరక్టర్స్ అందించుటకు, సోనీఎ జంజ!, గత నాలుగు సంవత్సరాలుగా తమ చిన్నారి ప్రేక్షకుల ప్రసిద్ధ ఛానల్, 550+ గంటల యానిమేషన్ కంటెంట్, 800+ ఎపిసోడ్స్, 6 ఒరిజినల్స్ షోస్ మరియు 70 టెలీ మూవీస్ క్రియేట్ చేసి క్యూరేట్ చేసింది, విజయవంతంగా 50+ పిల్లలకు అందజేసింది. ఈ సంవత్సరం ప్రారంభంలో, ఈ ఛానల్ తమ యంగ్ ప్రేక్షకులను తారక్ మెహతా కా ఛోటా చష్మా తో అలరించింది, ఇది అశేష ప్రేక్షక ఆదరణ పొంది, 2021 లో అత్యంత ప్రసిద్ధి చెందిన కిడ్స్ టీవీ షో గా పేరు పొందింది. ఆ తర్వాత, తమ యంగ్ ఫ్యాన్స్ కి ఈ పడుగ సీజన్ లో మరింత ప్రియమైన కంటెంట్ పోర్టుఫోలియో అందించుటకు, ఈ ఛానల్ తమ చిన్నారి ప్రేక్షకులకు 140 గంటల ఫ్రెష్ కంటెంట్ అందించుటకు సిద్ధం చేసింది. ఈ ఛానల్ ఎంతగానో ఎదురుచూస్తున్న ఫ్రెష్ కంటెంట్ ఫెస్టివ్ లైనప్ ప్రకటిస్తున్నది, దీనిలో వివిధ ఫన్ ఫ్లేవర్స్ కలిగిన కొత్త షోస్ ఉన్నవి. ఈ స్టెల్లార్ లైనప్ నిరంతరం విస్తరించుకుంటున్న జంజ! సోనీనిబ ప్రపంచానికి అతపెద్ద షోస్ విస్తరణ అందిస్తున్నది మరియు సోనీఎ జంజ! చిన్నారి ప్రేక్షకుల అత్యంత ప్రియమైన ఈ దశాబ్దం ప్రసిద్ధ షో - ఒగ్గీ అండ్ ది కాక్రోచెస్'తో మరింత ప్రియమైనదిగా మారింది.

అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం

-టీఎన్ ఎస్ ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మో తె రాజిరెడ్డి

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 24:(నేటినిజం ప్రతినిధి): రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని అలాగే నిరుద్యోగ భృతి చెల్లించాలని నిన్నటి రోజున హుజురాబాద్ లో పర్యటించిన మంత్రి గంగుల కమలాకర్ కాన్వాయ్ ని అడ్డుకున్న టీఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపల్లి రవీందర్ ని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని టీఎన్ ఎస్ ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మోతె రాజిరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1200 మంది విద్యార్థుల బలిదానాల వలన ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులను గాని, నిరుద్యోగులను గాని ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడమే కాకుండా ప్రశ్నించే వారి గొంతుకలను నొక్కేస్తూ రాష్ట్రంలో నియంత పాలనను కొనసాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం త్వరలో గద్దె దిగే ర